సూర్య
4th ANNIVERSARY
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 09 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 36/ పేజీలు : 8 / వెల : రూ.5/-




తెలంగాణలో మరో నాలుగు మెగా ప్రాజెక్టులు..



## మార్కాపురంలో చంద్రబాబు పర్యటన..

## మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించిన సీఎం

- అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు
- పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు
- గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుంది
- మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**మార్కాపురం:** ఏపీ సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించారు. అక్కడ నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## హిందీని బలవంతంగా రుద్దుతారని..

# అనుకోవట్లేదు

**భారత్‌లోని భాషా వైవిధ్యమే దాన్ని అడ్డుకుంటుంది**

- త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం
- జరుగుతుందనే ఆందోళనలను లోకేశ్ తోసిపుచ్చారు
- మాతృభాషల బలోపేతానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది
- హిందీని బలవంతంగా రుద్దుతారని తాను అనుకోవట్లేదన్నారు
- నర్సులు, హెూంకేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో
- పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి
- భారతీయులు ఆ భాషలను సైతం నేర్చుకోవాలి
- ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
- ఎన్డీఏకి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది
- ఏదైనా సమస్య ఉంటే భాగస్వామిగా మాట్లాడి పరిష్కరించుకుంటా..
- ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్

..2వ పేజీలో



జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై కేంద్రం, తమిళనాడు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. భారత్‌లోని భాషా వైవిధ్యమే దాన్ని అడ్డుకుంటుందని పేర్కొన్నారు. శనివారం ఇండియాటుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనలను లోకేశ్ తోసిపుచ్చారు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. హిందీని బలవంతంగా రుద్దుతారని తాను అనుకోవట్లేదన్నారు. నర్సులు, హెూంకేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కాబట్టి భారతీయులు ఆ భాషలను సైతం నేర్చుకోవాలన్నారు. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.


**ఏపీకి చంద్రబాబు ఉన్నారు..** బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ సిటీల కారణంగా ఆంధ్రప్రదేశ్‌పై ఏదైనా ప్రతికూల ప్రభావం

## దేశం కోసం గతంలో అలా చెప్పాల్సి వచ్చింది..

## ఇప్పుడు పరిస్థితులు మారాయి

- గతంలో అధిక సంతానం వద్దని నేనే చెప్పాను
- దేశం కోసం అలా చెప్పాల్సి వచ్చింది
- ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి
- పిల్లలను కనాలని చెబుతున్నాను..
- ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉన్నాయి
- ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం
- వీటితోపాటు ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం
- ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం'
- పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటాం : సీఎం చంద్రబాబు

**మార్కాపురం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో సీఎం చంద్రబాబు మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "గతంలో అధిక సంతానం వద్దని నేనే చెప్పాను. దేశం కోసం అలా చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పిల్లలను కనాలని చెబుతున్నాను. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉన్నాయి. ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం. వీటితోపాటు ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం. ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటాం" అని సీఎం తెలిపారు.





## మహిళలు రాణించాలంటే

# చదువుకోవాలి

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని..**
**మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలి**
**ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుంది**
**అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం**
**మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు**
**యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం**
**స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించాం**
**అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నాం : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

**హైదరాబాద్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం

..2వ పేజీలో

## అరకు కాఫీ మరో...

# 'స్టార్ బక్స్' కావాలి

**మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం**

**మహిళలు ఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాం**

**ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయి**

- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో సీఎం ముఖాముఖి
- వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం
- మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలి
- ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది
- అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను
- ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి
- మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**మార్కాపురం:** మహిళలు ఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. "మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ (ప్రముఖ కాఫీ షాప్) కావాలి. హైదరాబాద్‌లో మహిళా

..2వ పేజీలో



సూర్య



# మహిళలు రాణించాలంటే చదువుకోవాలి



**(మొదటిపేజి తరువాయి)** ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న సీఎం రేవంత్ రెడ్డి.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## అరకు కాఫీ మరో 'స్టార్ బక్స్' కావాలి

**(మొదటిపేజి తరువాయి)** పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది" అని చంద్రబాబు తెలిపారు.


## శ్రీశైలంలో వైభవంగా బంగారు రథంపై విహరించిన ఆదిదంపతులు

స్వర్ణరథాన్ని ఆలయ ఎదురుగల గంగాధర మండపం నుండి నంది మండపం వరకు మళ్ళీ నంది మండపం నుండి గంగాధర మండపం వరకు భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు,గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు,భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు స్వర్ణరథంలో ఆసీనులైన శ్రీస్వామి అమ్మవారు ఆలయ ప్రధాన వీధిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు

## తెలంగాణలో మరో నాలుగు మెగా ప్రాజెక్టులు..

**వేల సంఖ్య లో ఉద్యోగాలు**

**తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు మరింత ఊతమిచ్చేలా మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో నాలుగు కొత్త మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.3,225 కోట్ల పెట్టుబడులతో వస్తున్న ఈ పరిశ్రమలు, రాష్ట్ర పరిశ్రమల రంగానికి మరింత ప్రాధాన్యతను తీసుకురానున్నాయి.**




తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు మరింత ఊతమిచ్చేలా మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో నాలుగు కొత్త మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.3,225 కోట్ల పెట్టుబడులతో వస్తున్న ఈ పరిశ్రమలు, రాష్ట్ర పరిశ్రమల రంగానికి మరింత ప్రాధాన్యతను తీసుకురానున్నాయి. ఈ నాలుగు ప్రాజెక్టుల్లో అత్యంత కీలకమైనది అమరరాజా గిగా ఫ్యాక్టరీ మూడో దశ నిర్మాణం. రూ.1,900 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ యూనిట్, 262 ఎకరాల విస్తీర్ణంలో నెలకొననుంది. తొలి దశలో రూ.1,200 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ గిగా ఫ్యాక్టరీ, 2026 డిసెంబర్ నాటికి 3 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోనుంది. ఈ ప్లాంట్‌లో తయారయ్యే వాల్వ్ రెగ్యులేటెడ్ లీడ్ యాసిడ్ బ్యాటరీలు ఫోర్డ్, హెూండా, హ్యుందాయ్, మహీంద్రా, మారుతి, టాటా మోటార్స్ తదితర దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు సరఫరా కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.800 కోట్ల పెట్టుబడితో లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ టెక్నాలజీ ఆధారిత బ్యాటరీలు మరియు ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్లాంట్ దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో నిర్మాణం పూర్తి చేయనుంది. మొత్తం మూడు సంవత్సరాల్లో పూర్తి కాబోయే ఈ ప్రాజెక్ట్ ద్వారా 300 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇక లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.502 కోట్ల పెట్టుబడితో వ్యర్థాల ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇది 20 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో విస్తరించనుంది. ఏడాదికి 1.50 లక్షల టన్నుల మెటీరియల్ హ్యాండ్లింగ్ సామర్థ్యంతో పనిచేసే ఈ పరిశ్రమ ద్వారా 414 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఇక చుక్కలే.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

**ఏపీలో రాబోవు 3 రోజుల వాతావరణ సూచనలు ఇవే..**

**ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్నిప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.**



ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతీ రోజు ఉష్ణోగ్రతలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వాతావారణ శాఖ కీలక ప్రకటన చేసింది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. అయితే.. ఆంధ్రప్రదేశ్ లో రాబోయే 3 రోజులు వాతావరణ పరిస్థితులు ఎలా ఉండనున్నాయో ఒకసారి చూడండి.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ – యానాంలో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-** శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**రాయలసీమ :-** శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. అని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

## హిందీని బలవంతంగా రుద్దుతారని అనుకోవట్లేదు

**(మొదటిపేజి తరువాయి)** చూపుతుందా అని యాంకర్ ప్రశ్నించారు. దీనికి లోకేశ్ తనదైన శైలిలో.. 'కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ సిటీలు ఉండవచ్చు. కానీ, ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ఉన్నారు' అని బదులిచ్చారు. ఆయన నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక, తనని తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా చూసుకుంటానన్నారు. సీఎం కుమారుడిగా ఉండటం చాలా కష్టమన్నారు.

**ఎన్నికల అజెండాగా మార్చుకున్నారు..** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై లోకేశ్ స్పందించారు. జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలపై విభజన ప్రభావం ఉంటుందనేదాన్ని తాను ఏకీభవిస్తానన్నారు. ఎన్డీఏకి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. ఎదైనా సమస్య ఉంటే భాగస్వామిగా మాట్లాడి పరిష్కరించకుంటామని తెలిపారు. అయితే, పలు రాష్ట్రాలు ఈ అంశాన్ని తమ ఎన్నికల అజెండాగా ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు.

# కైలాసగిరిపై మంటలు.. అధికారుల పరుగులు!

**విశాఖపట్నం కైలాసగిరి కొండపై దట్టమైన పొగ, మంటలు కనిపించడంతో అగ్ని ప్రమాదం అని భయపడ్డారు. కానీ, రోప్ వే వద్ద చెత్తను కాల్చడం వల్లే పొగ వ్యాపించింది. అధికారులు విచారణకు ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ ఘటనలో ఎలాంటి నష్టం జరగలేదు.**

విశాఖలో ప్రముఖ పర్యటన ప్రాంతం అది.. ఆ కొండా ఎక్కితే విశాఖ సముద్రంతో పాటు నగర అందాలన్నీ ఆస్వాదించవచ్చు. కొండపైకి రోడ్డు మార్గం తో పాటు, రోప్ వే అత్యంత ఆకర్షణ. టాయ్ ట్రైన్ రైడింగ్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్. ఇప్పుడు మరిన్ని పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు కూడా శరవేగంగా సాగుతున్నాయి. దీంతో నిత్యం పర్యాటకులతో ఆ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. అంతటి ప్రాధాన్యత పర్యాటక ప్రాధాన్యత ఉన్న కైలాసగిరి కొండపై ఒక్కసారి అలజడి చెలరేగింది. దట్టంగా పొగ కొమ్ముకుని, మంటలు చెలరేగాయి. కొండపై ఉన్న వారు హైరానా పడ్డారు. కొండ దిగువ ఉన్నవారు కూడా ఆ దట్టమైన పొగ చూసి భారీ అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని భయపడ్డారు. వీడియోలు తీసి చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈలోగా అధికారులకు సమాచారం అంది పరుగులు పెట్టారు. పోలీసులు రంగంలోకి దిగిపోయారు. కైలాసగిరిపై ఒక్కసారిగా దట్టమైన పొగలు అలుముకున్నాయి. మంటలు



చెలరేగాయి. వాస్తవానికి అక్కడ ఏం జరిగిందంటే.. రోప్‌వే ఆగేచోట ఎండుటాకులు, చెత్తగా ఉండడంతో అక్కడి సిబ్బంది వాటికి మంట పెట్టారు. అక్కడ నుంచి వాళ్లు విధుల్లోకి వెళ్లిపోయారు. ఆ మంటలకు కొండపై గాలి తోడై పక్కనున్న చెట్లు ఆకులకు పాకాయి. అక్కడే పడేసిన పాత టైర్లకు నిప్పు అంటుకోవడంతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఈలోగా కొండపై దట్టమైన పొగలు కమ్ముకున్నాయనే సమాచారంతో ఫైర్ సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగిపోయారు. మంటలను అదుపు చేశారు. అసలు విషయం తెలుసుకుని ఊపిరి పిలుచుకున్నారు. అయితే ఈ విషయంపై విచారణకు ఆదేశించారు కలెక్టర్ హరేందిర ప్రసాద్. వీఎమ్ఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ ఘటనస్థలిని పరిశీలించారు. ఈ విషయం గుర్తించి రోప్ వే కాంట్రాక్టర్‌ను కమిషనర్ మందలించారు. కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్.. కైలాసగిరి పై తిరిగి అవసరమైనచోట్ల ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి నష్టం జరగలేదని వెల్లడించారు కలెక్టర్ హరేందిర ప్రసాద్. అసలు విషయం తెలుసుకున్న పర్యాటకులు, విశాఖ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిమ్స్ ఆసుపత్రిలో అరుదైన సర్జరీ..

**యువకుడికి పునర్జన్మ ప్రసాదించిన వైద్యులు**

**బ్రెయిన్ డెత్ కేసుల్లో అవయవదానానికి ముందుకు వచ్చి, ప్రాణదాతలుగా నిలవాలని ప్రజలకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. మరొకరికి పునర్జన్మను ప్రసాదించే అవయవాలను మట్టిలో వృథాగా కలిసిపోనియొద్దన్నారు. అవయవదానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, ఇందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీవన్‌దాన్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు మంత్రి సూచించారు.**

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ .. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఆస్పత్రి పేరు తెలియని వారుండరు.. నిత్యం పేషెంట్లతో రద్దీగా ఉండే నిమ్స్ ఆధునిక హంగులను




సంతరించుకుంటోంది. హైదరాబాద్ , పంజాగుట్టలో ఏడో నిజాం కాలంలో నిమ్స్‌ను ఏర్పాటుచేశారు. అనంతర కాలంలో ఇది రాష్ట్రస్థాయి యూనివర్సిటీగా మారింది. నిమ్స్ ఆసుపత్రికి నిత్యం వేల మంది ఓపీ సేవలకోసం వస్తుంటారు. రోజుకు 2,500 నుంచి 3,000 మంది వరకు వస్తుంటారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కింద వేలాది మందికి ఉచితంగా చికిత్స అందిస్తుంటారు. అయితే తాజాగా తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న 19 ఏళ్ళ యువకుడికి నిమ్స్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెత్ అయిన మరో యువకుడి గుండెను, ఈ 19 ఏండ్ల హైదరాబాద్ యువకుడికి విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చేసి విజయం సాధించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందించడంతో ప్రస్తుతం పేషెంట్ కోలుకుంటున్నాడు. కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగం హెచ్‌వోడీ, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ టెక్నీషియన్ల బృందం శుక్రవారం(మార్చి 7) శస్త్ర చికిత్సను పూర్తి చేసింది. గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేసిన వైద్య బృందాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. అటు డోనర్ కుటుంబ సభ్యులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అవయవదానంపై అవగాహన కల్పించాలని డాక్టర్లకు సూచించారు. హైదరాబాద్‌లోని రసూల్‌పురాకు చెందిన పూజారి అనిల్‌కుమార్ కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. నిమ్స్ హాస్పిటల్‌లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం జీవన్‌దాన్‌లో రిజిస్టర్ చేసుకున్నాడు. అయితే, రోడ్డు ప్రమాదంలో గాయపడిన 24 ఏళ్ళ యువకుడు, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం(మార్చి 7) బ్రెయిన్ డెడ్ అయ్యాడు. అతని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. ఆ యువకుని బ్లడ్ గ్రూపునకు, అనిల్‌కుమార్ బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయింది. దీంతో హార్ట్‌ను నిమ్స్‌కు తరలించి, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని టీమ్ అనిల్‌కుమార్‌కు అమర్చింది. ఆరోగ్యశ్రీ కింద అనిల్‌కుమార్‌కు ఉచితంగా అవయవ మార్పిడి చికిత్స చేశామని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప వివరించారు. నిమ్స్‌లో గతేడాది 62 మందికి కిడ్నీ, నలుగురికి లివర్, ఇద్దరికి హార్ట్, ఒకరికి లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేశామని, ఈ ఏడాది 16 మందికి కిడ్నీ, ఒకిరికి లివర్, ఒకరికి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామన్నారు. 2024, 2025లో కలిపి మొత్తం 87 ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినట్లు తెలిపారు. గతేడాది నిమ్స్‌లో ఒక వ్యక్తికి హార్ట్, లంగ్ రెండూ ఒకేసారి ట్రాన్స్‌ప్లాంట్ చేశామని బీరప్ప తెలిపారు. దేశంలోని ప్రభుత్వ దవాఖాన్లలో, ఒక్క నిమ్స్‌లో మాత్రమే ఇలా ఒకేసారి హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. నిమ్స్ డాక్టర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అవయవమార్పిడి శస్త్రచికిత్స తర్వాత పేషెంట్ల బాగోగులను పర్యవేక్షించాలని, వారికి అవసరమైన వైద్య సేవలను కొనసాగించాలని ఆయన సూచించారు. నిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను మరింత విస్తరించాలని, ఇందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గాంధీ హాస్పిటల్‌లో త్వరలోనే అధునాతన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. యువకుడికి గుండెను దానం చేసిన డోనర్ కుటుంబ సభ్యులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కొడుకును పోగొట్టుకుని పుట్టెడు దుఖంలో ఉండి కూడా, అతని అవయవాలు దానం చేసి మరో నలుగురికి ప్రాణం పోశారని ప్రశంసించారు. బ్రెయిన్ డెత్ కేసుల్లో అవయవదానానికి ముందుకు వచ్చి, ప్రాణదాతలుగా నిలవాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. మరొకరికి పునర్జన్మను ప్రసాదించే అవయవాలను మట్టిలో వృథాగా కలిసిపోనియొద్దన్నారు. అవయవదానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, ఇందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీవన్‌దాన్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు మంత్రి సూచించారు. అవయవ మార్పిడి విషయంలో అవకతవకలకు పాల్పడే ప్రైవేటు హాస్పిటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. అవయవదానానికి సంబంధించిన కొత్త నిబంధనలను అమలు చేయబోతున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అవయవాల అక్రమ రవాణా, సేకరణ, మార్పిడికి కఠిన శిక్షలు పడేలా కొత్త నిబంధనలు ఉండబోతున్నాయన్నారు.

## హైదరాబాద్ - చెన్నై మధ్య ట్రావెల్ చేసే రైల్వే ప్రయాణీకులకు అలెర్ట్..

**హైదరాబాద్–చెన్నై మధ్య ప్రయాణించే ప్రయాణీకులకు కీలక సమాచారం. చెన్నై సెంట్రల్–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (12603), హైదరాబాద్–చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ (12604) రైళ్లు ఇకపై చర్లపల్లి నుండి రాకపోకలు సాగిస్తాయి. అలాగే గోరఖ్‌పుర్–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12589, 12590) రైలు కూడా ఇకపై చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇక్కడ తెలుసుకోండి.**

హైదరాబాద్ – చెన్నై మధ్య రెగ్యులర్‌గా ట్రావెల్ చేసే రైల్వే ప్రయాణీకులకు కీలక అప్‌డేట్ ఇది. ప్రతి రోజూ హైదరాబాద్ నుంచి చెన్నైకి బయలుదేరి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభ స్థానం మారింది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు చర్లపల్లి నుంచి బయలుదేరి వెళ్లనున్నాయి. అలాగే ఎదురుదిశలో చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చే ఈ ఎక్స్‌ప్రెస్ ఇకపై చర్లపల్లి వరకే వస్తుంది. ఆ మేరకు చెన్నై సెంట్రల్ – హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (నెం.12603)ను చెన్నై సెంట్రల్ – చర్లపల్లిగా రైల్వే శాఖ మార్చింది. ఈ నిర్ణయం శుక్రవారం (మార్చి 7) నుంచే అమల్లోకి వచ్చింది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు చెన్నై సెంట్రల్ నుంచి మధ్యాహ్నం 04.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05.10 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. అలాగే హైదరాబాద్–చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ (నెం.12604)ను చర్లపల్లి – చెన్నై సెంట్రల్‌గా మారింది. ఈ మార్పు శనివారం (మార్చి 8) నుంచి అమల్లోకి వస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజూ సాయంత్రం 05.25 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05.40 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. అలాగే గోరఖ్‌పుర్–సికింద్రాబాద్, సికింద్రాబాద్–గోరఖ్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు (నెం.12589, 12590) గోరఖ్‌పుర్–చర్లపల్లి, చర్లపల్లి–గోరఖ్‌పుర్ ఎక్స్‌ప్రెస్‌గా మారాయి. మార్చి 12, 13 తేదీల నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ద.మ.రైల్వే సీపీఆర్వో ఏ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## మా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు
# పున:ప్రారంభించాలి
### ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే డా.బివి జయనాగేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందించిన మైనారిటీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్ మార్చి 08 సూర్య న్యూస్** పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్



నిర్వహించారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నుండి ఎల్లార్తి కౌతాళం, వయా ఉరుకుంద గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పున ప్రారంభించాలని ముస్లిం మైనారిటీ నాయకులు కె యం డి ఫరూక్ .షాభీర్ .ముల్లా ,కలిముల్లా,నజీర్,నవాజ్.అమానుల్లా,ఇషాక్, బడేసాబ్,అబ్దుల్లా ఫరీద్ లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి ఆర్టీసీ బస్సులు కౌతాళం,ఉరుకుందు ఎల్లర్తి, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు గతంలో నడిచేవని ప్రస్తుతం బందు చేశారు.ముస్లింల పవిత్ర పుణ్యక్షేత్రం ఎల్లార్తి, కౌతాళం గ్రామాలకు మళ్లీ బస్సులను పున:ప్రారంభించాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.

## కప్పట్రాళ్ల మహిళలు దేశానికి
# ఆదర్శం అవ్వాలి

**: ఆకె రవికృష్ణ ఐపీఎస్**

**దేవనకొండ మార్చి 08సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలోని తానా శ్రీ శక్తి భవనంలో సే ట్రీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా








నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగల్ అధిపతి ఆకె రవికృష్ణ ఐపీఎస్ గ్రామాన్ని దత్తత తీసుకొని పది సంవత్సరాలు అయింది. మొదట్లో ఒకటి,రెండు ఉన్న పొదుపు సంఘాలు నేడు 100 సంఘాలుగా ఏర్పడ్డాయి. వెయ్యి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. సందర్భంగా వర్చువల్ గా ఐజి ఆకె రవికృష్ణ ఐపీఎస్ మహిళలతో మాట్లాడుతూ కప్పట్రాళ్ల గ్రామ పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతమై దేశానికి ఆదర్శంగా నిలవాలి. ప్రతి ఒక కుటుంబంలో రెండు నుంచి మూడు జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి తల్లి పిల్లలను బాగా చదివించుకోవాలి. మరియు ఆయన సతీమణి ఆకె పార్వతి దేవి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి. గ్రామంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా 50 లక్షలు మరియు గ్రామ జ్యోతి మహిళా నిధి ద్వారా 5 లక్షల రుణాలు 10 సంఘాలకు చెక్కుల ద్వారా మంజూరు చేశారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు.కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ బాలాజీ నాయక్ , సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, సే ట్రీస్ సిబ్బంది వి సుంకన్న, కె మద్దయ్య, గ్రామ ఐక్య సంఘం లీడర్లు విజి భవాని, హనుమంతమ్మ, ఫక్రుబి,రాములమ్మ, సిబ్బంది సరిత, రాజేశ్వరి, ఫర్జానా మరియు మహిళలు పాల్గొన్నారు.

## రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో
# మహిళా దినోత్సవ వేడుకలు

**కర్నూలు మార్చి 08సూర్య న్యూస్** రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న కర్నూల్ అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మహిళా






దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. వసతి గృహ నిర్వాహకురాలు రాయల సీమ శకుంతల మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, మహిళలు ఎలా ఎదగాలి ఏదైనా కష్టం వచ్చినప్పుడు పిరికి వారిలా మరణం వరకు వెళ్తూ ఉంటారు. క్షణికావేశంలో క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకో కుండా మనం ఏంటో బతికి చూపించాలి అని ఆమె అన్నారు. వసతి గృహములోని వారి మధ్య మహిళల మధ్య కేక్ కట్ చేసి అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే షెల్టర్ లో వాళ్లందరికీ వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది. మహిళలు షెల్టర్ లోని వారు సన్మానం చేసి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మహిళలు వసతి గృహంలోని మహిళలు అందరు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో..
# మహిళల పాత్ర అపారమైనది



**కొవ్వూరు మార్చి 08 సూర్య న్యూస్ :** కొవ్వూరులోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమైనదని ఆయన అన్నారు మహిళలు అన్ని రంగాలల్లో ముందుకు సాగేందుకు గాను కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.

# ఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
### పాల్గొన్న పలువురు ఎన్జీవో ఉద్యోగులు

**నెల్లూరు మార్చి 08 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నెల్లూరులోని రోటరీ క్లబ్ ప్రాంగణం నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు ఎన్జీవోలు మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యం లో అడుగు ముందు చేయాలని కోరారు. మహిళా సంఘాల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళకు అందించిన ఘనత తమ మహిళా లోకానికి దక్కుతున్న అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగంలో రాణించాలని తమ హక్కుల కోసం పోరాటం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన జీవితంలో రోజు పండగే ఉంటుంది , కానీ ఈరోజు మాత్రం ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దశాబ్దాలుగా సామాజిక వెనుకబాటు తనం కారణంగా మహిళలు ఈరోజు కూడా ఈ వివక్షకు గురవుతున్నారు అని తెలిపారు. అలాంటి మహిళలు దుర్భర స్థితిలో నుంచి బయటకు తీర్చేందుకే మహిళా సాధికారత దిశగా మనందరి కర్తవ్యం గా పోరాడాల్సిన సమయం అన్నారు. మహిళలు నేడు ముందడుగు వేస్తున్నారు అంటే అందుకు కారణం వారి



పోరాటం వెనుక నిలబడ్డ ఎందరో మహిళలే కారణం అని చెప్పుకొచ్చారు. అలాంటి వారందరికీ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పునాది పడిందని, 1908వ సంవత్సరంలో అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో మహిళా కార్మికుల తమ హక్కు కోసం పోరాటం చేశామన్న తెలిపారు. వారి పోరాటానికి గుర్తుగా జర్మనీ మహిళ ఉద్యమ నాయకురాలు కార్ల జెట్ కి 1910 సంవత్సరంలో ఈ



మహిళా దినోత్సవం చేయాలని ప్రతిపాదించారు. అప్పటి నుంచి ప్రపంచ దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సువర్ణ కుమారి స్నేహలత సున్నిత భవ్య రేఖ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ రాజీకేసులకు
# చక్కటి పరిష్కారం

**ఆత్రేయపురం మార్చి 08 సూర్య న్యూస్ :** రాజీకాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారమని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్ట్ ఇంచార్జ్ నాయాధికారి వి.నాగేశ్వరరావు




నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరు జూనియర్‌సివిల్ కోర్టులో ఇంచార్జ్ న్యాయాధికారి నాగేశ్వరరావు నాయక్ అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు ఎంతో కాలంగా పెండింగులో ఉన్న కేసులను పరిష్కరించుకుని సుహృద్భావ వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. రాజీ మార్గమే రాజమార్గం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాలసముద్రం లో ఘనంగా
# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గోరంట్ల మార్చి 08 సూర్య న్యూస్** మండల పరిధిలో గల పాలసముద్రం గ్రామం ఎస్. సి. కాలనీ లోని ఆర్డిటి కమ్యూనిటీ హాల్ లో శనివారం ఆ ర్డి టి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ



మహిళా దినోత్సవం వేడుక లు ఘనంగా నిర్వ హించారు. మొదుటగా డా బి ఆర్ అంబేద్కర్, ఫాథర్ విన్సెంట్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి కార్యక్ర మని ప్రారం భించారు. ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ ప్రపంచం లో అత్యంత శక్తివంతమైనది స్త్రీ,మహిళా తను చుట్టూ వున్న ప్రపంచ లో మార్పు కొరుకు ప్రయత్నిస్తుంది పిల్లల్ని పోషించడం లో,కుటుంబ నిర్మాణం లో ,పెద్దల బాగోగుల్లో ముఖ్య పాత్ర వహిస్తుంది,స్త్రీ లేనిదే జననం లేదు,స్త్రీ లేనిదే గమనం లేదు,స్త్రీ లేనిదే సృష్టే లేదు అని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేసి,అనంతరం మహిళలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు బి ఏ మనోహర్ ( క్లస్టర్ ఇంచార్జ్ ) పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో లో పాల్గొనటం నా పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్న అని ఫాథర్ విన్సెంట్ సేవలు కొనియాడారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు రిజర్వేషన్ కల్పించారు,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు మరింత చేయూత నిచ్చారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.టీ.ల్ నరసింహారావు,( ఆర్ డి టి ), సి ఓ నారాయణ స్వామి,( ఆర్ డి టి ) మరియు శంకర్. హెచ్ గ్రూపు లీడర్స్ దేవమ్మ,సరస్వతమ్మ,టీచర్ రామంజినమ్మ( ఆర్డిటి ) అనితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# మహిళలకు చీరల పంపిణీ



**చాగల్లు మార్చి 08 సూర్య న్యూస్ :** మండలంలోని నేలటూరుగ్రామంలో ఉన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ సందర్భంగా లయన్స్ జోన్ చైర్మన్ దుగ్గిరాల సూర్య ప్రకాష్ రావు ఆర్థిక సహకారంతో చాగల్లులోని ఆళ్ల జానికి రామారావు సుబ్బలక్ష్మి లయన్స్ వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని 30 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్మన్ పిచ్చికల వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువనేత శ్రవణ్ ఔదార్యం
### రంజాన్ పండుగ సందర్భంగా కిట్ల పంపిణీ అభినందనీయం

**మిర్యాలగూడ టౌన్ మార్చి 08 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని విద్యోదయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ యువనేత పేలపోలు శ్రవణ్ కుమార్ తన ఔదర్యాన్ని



చాటుకున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నల్ల గొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ నేతృత్వంలో శనివారం 10 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు.రంజాన్ పండుగ సందర్భంగా జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనేత శ్రవణ్ కుమార్ దాతృత్వం అభినందనీయమని కొనియాడారు.కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేసిన శ్రవణ్ కుమార్ సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులకు సాయం అందించిన శ్రవణ్ సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శించారని కొనియాడారు. తన యొక్క పూర్వ విద్యార్థులంతా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు.ముస్లిం సోదరసోదరీమణులంతా భక్తి, శ్రద్ధలతో ఆనందోత్సాహాల నడుమ ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులకు శ్రవణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిమూద్,జానీపాషా, ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**జగ్గయ్యపేట మార్చి08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం కాకతీయ సేవా సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.విజయవాడ కు చెందిన లైఫ్ లైన్



డయాగ్నస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ వారు ఈ సందర్బగంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అరుణ,డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కొడాలి రమ్యశ్రీ, డాక్టర్ ఎం హిమబిందు డాక్టర్ వి సౌమ్య పాల్గొన్నారు.150 మందికి పైగా వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమంలో కాకతీయ మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి రమాదేవి, సేవాసమితి అధ్యక్షులు రంగనాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సిరిపురం ఆధ్వర్యంలో..
# మహిళలకు ఘనంగా సన్మానం







**ప్రొద్దుటూరు మార్చి 08 సూర్య న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ సిరిపురం ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గుండా పద్మనాభయ్య ఆధ్వర్యంలో డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అనుమల, వేణుగోపాల్ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి ని స్నేహశ్రీ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ దేవరశెట్టి నాగ మణిశయన, వాసవి క్లబ్ సిరిపురం రీజినల్ చైర్ పర్సన్ అయిన కేతేపల్లి సుష్మా ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి చీర, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సిరిపురం ప్రెసిడెంట్.గుండా పద్మనాభయ్య , వాసవి క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అనుముల, వేణుగోపాల్, ట్రెజరర్ జయం సురేష్ బాబు జయంగోపాల్ ,పచ్చిపులుసు నరసింహారావు,మహిళా సభ్యులు రాజా, వరలక్ష్మి, నళిని, పద్మ కేతేపల్లి. బాబు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 09 మార్చి, 2025

### మహిళలు పురుషులతో...

# సమానంగా ఎదగాలి

**: సీనియర్ సివిల్ జడ్జ్ తంగామని**

**డోన్ మార్చి 08 సూర్య న్యూస్** ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళ నాయకురాలు షేక్ షేమిమ్ బేగం ఆధ్వర్యంలో డోన్ పట్టణం నందు మహిళా



దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ సీనియర్ సివిల్ సబ్ కోర్ట్ జడ్జి తంగామని హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆమె ఈ సమావేశానికి హాజరైన మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించి ముందుకు వెళ్లాలని మహిళల భద్రతకు అనేక చట్టాలు రూపొందించబడ్డాయని మహిళలపై జరుగుతున్న నేరాలకు విధించే శిక్షల గురించి తెలియజేస్తూ మహిళలకు ఎటువంటి అన్యాయం జరిగిన పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తథాంతరం కోర్టుకు ఎటువంటి ఫీజులు చెల్లించకుండా నేరుగా తెల్ల పేపర్ పై తమ ఫిర్యాదును రాసుకొని కోర్టును సంప్రదించిన ఎడల చట్ట ప్రకారం వారికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు సూర్య పద్మావతి,చాముండేశ్వరి,మాధవిలత,తదితరులు పాల్గొన్నారు.

### తొందరలోనే పిన్నేపల్లి కాలనీలో

# తాగునీటి సమస్య పరిష్కారం

**యాడికి మార్చి08 సూర్య న్యూస్** ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం మండలంలోని పిన్నేపల్లి కాలనీలో పర్యటించడం జరిగింది.అనంతరం ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు,






కూటమి నాయకులతో కలిసి యాడికి మండలంలోని పిన్నేపల్లి గ్రామం, పిన్నేపల్లె కాలనీలో పర్యటించారు. యాడికి పంచాయతీ నిధులు 25 లక్షలతో వేయించే తాగునీరు పైపులైను పనులను పరిశీలించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి. వచ్చారని తెలుసుకుని ఆ కాలనీలో ప్రజలంతా అక్కడకు చేరుకొని త్రాగునీరుతో చాలా ఇబ్బంది ఉంది అని, కాలనీలో వీధిలైట్లు లేక రాత్రులు చాలా అవస్థలు పడుతున్నామని తెలియజేశారు. తొందరలోనే తాగునీటి సమస్యకి పరిష్కారం చేస్తున్నామని అందరికీ తాగునీరు అందించడం మా ప్రభుత్వ ఉద్దేశమని అక్కడున్న వారితో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి తెలిపారు. అలాగే అధికారులతో మాట్లాడి వీధిలైట్లు మరియు సిసి రోడ్ల పనులు వీలైనంత తొందరలో చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, తెలుగుదేశం మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు,మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం మార్చి08 సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు -రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజవర్గం మల్లె కాలవకు చెందిన ఆకులు చంద్రశేఖర్






పుట్టినరోజు సందర్భంగావారి కుటుంబ సభ్యులు సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్. మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు తాతయ్య. మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగరాజు, ఉదయ్ కుమారు, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

### మహిళ మూర్తులందరికీ...

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్**



**ఆలూరు మర్చి 08 సూర్య న్యూస్** : మండలంలోని మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆలూరు నియోజకవర్గం మహిళా నారీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అయన మాట్లాడుతూ సృష్టికి మూలం స్రీ అని మహిళా శక్తి అపారం అని మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతమైన విజయాలు సాధిస్తారని మహిళా సంక్షేమం అభివృద్ధి భద్రత కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని మహిళలు అన్ని రంగాలలో రాణించి మరిన్ని అద్భుతాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# రైల్వే కోడూరు వైసిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను సన్మానించిన డి ఆర్ యు సి సి మెంబర్ భరత్ కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మార్చి 08సూర్య న్యూస్:** రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు రైల్వే కోడూరుపట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఎస్ కొత్తపల్లి సర్పంచ్ శైలజ, పుష్పలత, ఎంపిటిసి కోడూరు 3 మహిళా నాయకురాలు నారాయణమ్మ, బుజ్జమ్మ, గౌసియా బేగంకు పూలమాలలు శాలవలతో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గుంతకల్లు రైల్వే డివిజన్ నంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఘనంగా మహిళలను సన్మానించారు కార్యక్రమంలో కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, సుబ్బరామరాజు,



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తన్నీరు ఆంజనేయులు, ఎంపిటీసీ వైఎస్ కరిముల్లా, వార్డు సభ్యులుల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దామర్ల సిద్దయ్య, జిల్లా కార్యదర్శి దావాలా రమణ,



శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కానుగుల వంకను నీటితో పారిద్దాం...

# రైతన్నకు ఊపిరి పోదాం

**సుమారు 25 గ్రామాల రైతన్నల ఆశయం**

**యాడికి మార్చి 08 సూర్య న్యూస్** ఉమ్మడి అనంతపురం మరియు కర్నూలు జిల్లా సరిహద్దు గ్రామాలైన దయ్యాలమడుగు రంగాపురం గ్రామంలో శనివారం ఉదయం



రైతులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "కానుగుల వంకను నీటితో పారిద్దాం-రైతన్నకు ఊపిరి పోదాం" అనే నినాదంతో కూడిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సమావే శంలో రైతులు మాట్లాడుతూ కానుగల వంక సహజ సిద్ధంగా ఏర్పడిందని, ఈ కాలువకు నీరు వదలడం వల్ల రెండు జిల్లాలలోని సుమారు 25 గ్రామాలకి అలాగే దాదాపు 50 వేల ఎకరాలకు పరోక్షంగా సాగు నీరు అందుతుందని, కానీ ప్రస్తుతం సాగునీరు లేక రైతులు బోర్ల మీద బోర్లు వేసి నష్టపోతున్నారు అని తెలిపారు. చాలామంది రైతులు అరటి సాగు చేయాలని అరటి పిలకలు కొని బోర్లలో నీరు రావడంలేదని అరటి పిలకలు వెనక్కి పంపుతున్నారన్నారు. బోర్లలో నీరు ఉంటే రైతులు, పాడి పరిశ్రమ , ఉపాధి బాగుంటుందని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు. ఇవన్నీ జరగాలంటే కానుగుల వంకకు కనీసం సంవత్సరంలో నెల రోజులు నీరును వదలాలని, తద్వారా బోర్లలో మరియు సాగునీరు పుష్కలంగా అంది పంటలు పండించుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం మరియు కర్నూలు జిల్లాల రైతులు పాల్గొన్నారు.

### మండలంలో పర్యటించిన తెలుగుదేశం పార్టీ

# ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





**యాడికి మార్చి 08 సూర్య న్యూస్** పట్టణం లో వెలసిన శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్లో పండ్ల వ్యాపారులతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులతో వ్యాపారాలు ఎలా జరుగుచున్నవని వ్యాపారులతో ముచ్చటించారు. తిరుణాల సందర్భంగా కుంటలో ఏర్పాటు చేయనున్న జాయింట్ వీలు, బొమ్మల అంగళ్లు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జెసి అస్మిత్ రెడ్డి ఆశా వర్కర్లతో కేక్ కట్ చేయించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.


### మహిళా దినోత్సవం సందర్బంగా

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో

# నిరుపేద మహిళలకు చీరల పంపిణీ...

**డోన్ స్ఫూర్తి సేవా సమితి**

**డోన్ మార్చి 08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు దాతల సహకారంతో పట్టణంలో గల




నిరుపేద మహిళలకు, రోజు వారి మహిళా కూలీలకు, లెప్రసి కాలనీ బాధిత మహిళలకు చీరలు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున నిరుపేద మహిళలకు చీరలు పంపిణీకి సాయం అందించిన స్ఫూర్తి శ్రేయోభిలాషులు మెహతాజ్ షోరూం వారికి, పద్మశ్రీ టెక్స్ టైల్స్ వారికి, సిద్ధు శారీస్ వారికి, భువన టెక్స్ టైల్స్ వారికి ధన్యవాదములు తెలిపారు.పేద మహిళలకు చీరలు అందించి వారి మోముల్లో ఆనందం నింపిన స్ఫూర్తి సభ్యులను పలువురు పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, భాస్కర్, చంద్ర, మోహన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, వాల్మీకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసిన...

# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**పగిడ్యాల మార్చి 08సూర్య న్యూస్ :** హిందుత్వమంటే నిత్యము, శాశ్వతము అయిన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు.





మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎస్.భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత జిల్లా వైద్య అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు అశ్వాటి రాముడు, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, గ్రామ సత్సంగ సభ్యులు కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, శరబన్న, తూర్పాటి సామన్న, నరేంద్ర గౌడ్, కాశయ్యాచారి, యం.స్వామన్న, తిరుపతయ్య, రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్మాగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

# మహిళా దినోత్సవ వేడుకలు

**డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ టౌన్ మార్చి 08 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ, మహిళా మణులకు ఫౌండేషన్ లో ప్రత్యేకమైన స్థానాన్ని కల్పిస్తూ, జనయేత్రీ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని, సమాజంపై వారి బాధ్యతను పెంచుతూ మహిళలకు అండగా ఉంటుందని, మహిళలను జనయేత్రి ఫౌండేషన్ ఎప్పుడు సపోర్ట్ చేస్తూ సమాన హక్కులు బాధ్యతలను అప్పగిస్తూ, ముందుకు కొనసాగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలియజేశారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రౌండ్ దగ్గర ఉన్న జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో ముఖ్య అతిథులు ఏ ఎస్ ఐ లు, తబిత, గోపమ్మ, ప్రధాన కార్యదర్శి మదిహా ఫాతిమా, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా ఆధ్వర్యంలో, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న టువంటి 100 కు పైగా



మహిళలందరిని సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ముఖ్య అతిథులైన ఏఎస్ఐలు తబిత,గోపమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు కొనసాగాలని, ప్రతి రంగం నుంచి విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా మణులను ఎన్నుకొని ప్రతి సంవత్సరం జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి ప్రోత్సాహకరంగా అవార్డ్స్ ఇస్తూ, మహిళా దినోత్సవం నాడు సన్మానించి వారికి ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కి అభినందనలు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వివిధ రంగాలకు చెందిన మహిళా మణులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఎమ్మిగనూరు టౌన్ మార్చి 0 8 సూర్య న్యూస్ :** కుర్ని కళ్యాణమండపంలో మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి





ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ డ్వాక్రా సంఘాల విజయాలతో ప్రపంచమే ఏపీ వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయూతనిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ లక్ష్యాలను నిర్దేశించారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించటం కోసం నాడు డ్వాక్రా తీసుకొచ్చారని, డ్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు.

### మహిళా సాధికారికత దిశగా అన్ని రంగాలలో

## మహిళలకు సింగరేణి ప్రోత్సాహం

**ఏరియా జీఎం దుర్గం రాంచందర్**

**మణుగూరు మార్చి 08 సూర్య న్యూస్:** సింగరేణి ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో





ఏరియా జియం దుర్గం రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారికత దిశగా మహిళలను అన్ని రంగాల్లో సింగరేణి సంస్థ ప్రోత్సహిస్తోందని సింగరేణి అధికారులుగా, కార్మికులుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలియజేశారు. ఒకప్పుడు భూగర్భ గనులో మహిళలు దిగి పని చేయాలంటే భయపడే వారని కానీ నేడు అధికారులుగా కార్మికులుగా కూడా భూగర్భ ఘనులతో పాటు అని విభాగాలలో పనిచేయటానికి మహిళలు ముందుకు రావడం మహిళా చైతన్యానికి శక్తికి ప్రతీక అని ఆయన కొనియాడారు. ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ... భూదేవికి ఉన్నంత ఓపిక మహిళకు ఉంటుందని అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో అన్ని రంగాలలో మహిళలు పురోగతి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఎకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఎకౌంట్స్ ఆఫీసర్ గోళ్ళ సంధ్య, పాల్వంచ కేటీపీఎస్ ఇంజనీర్ ప్రముఖ యోగ శిక్షకురాలు సంగీత పవిత్ర వార్, అతిథుల చేతుల మీదుగా పుష్పగుచ్ఛం శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. మొబీనా బృందం నృత్య ప్రదర్శనలు, అందర్నీ అలరించాయి, ఎండి యూసఫ్ రచించిన మహిళ స్వీయ రక్షణ నాటిక అందర్నీ ఆలోచింపజేయగా ఇల్లందు లేడీస్ క్లబ్ ప్రదర్శించిన మతిమరుపు ఆరాధన నాటిక ఎంతో హాస్య భరితంగా కొనసాగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏరియా సింగరేణి యాజమాన్యం నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు, నాటికలు నృత్య ప్రదర్శన కళాకారులకు వేదికపై అతిథులు ఆహ్వానితుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మణుగూరు ఓసి ట్రైనింగ్ సంక్షేమ అధికారిని సాయి శ్వేత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం డి. శ్యాంసుందర్, ఏజీయఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి బి శ్రీనివాసచారి, కొండాపురం భూగర్భగని ప్రాజెక్టు అధికారి పి వీరభద్రరావు, డిజిఎం(పర్సనల్) అధికార ప్రతినిధి సలగల రమేష్, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధ, గుర్తింపు సంఘం నాయకులు, యువతులు మహిళలు పాల్గొన్నారు.

### ఉచిత విద్య ఉపాధ్యాయనిలకు మరియు ఉపాధ్యాయ బృందం


## సతీమణులకు ఘనంగా సత్కారం

**సృష్టి లో స్త్రీ శక్తి అనంతం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్**

**స్త్రీ లేనిదే మానవాళి మనుగడ సాగదు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప**

**పులివెందుల మార్చి 08సూర్య న్యూస్:** పట్టణం లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గత 16




సంవత్స రాలు గా ఉచిత శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి ఏర్పాటు చేసిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని మహిళా ఉపాధ్యాయనీలకు మరియు ఉపాధ్యాయుల సతీమణులకు అభినందన కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప లు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అందిస్తున్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థుల కొరకు అహర్నిశలు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సృష్టి లో స్త్రీ శక్తి అనంతం అని, స్త్రీ లేనిదే ఈ సృష్టి లో మానవాలి మనుగడ సాగదని, అలాంటి స్త్రీల ఋణం ఎన్నటికీ తీర్చుకోలేనిది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ, రామక్రిష్ణయ్య, మహేశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి దంపతులు మరియు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని మహిళా ఉపాధ్యాయనీలు డాక్టర్ శేష మహేశ్వరమ్మ,శ్రీదేవి, సేవాసమితి కార్యదర్శి సునీత, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్,సభ్యులు చాంద్ బాషా, ఉర్దూ అకాడమీ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప ఆధ్వర్యంలో ర్యాలీ**

**రాయదుర్గం మార్చి 08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాయదుర్గం పురపాలక సంఘం నుండి వినాయక కూడలి వరకు మునిసిపల్ చైర్ పర్సన్



పోరాళ్ళు శిల్ప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శిల్పా మాట్లాడుతూ కనులు తెరిచిన క్షణం నుండి బంధం కోసం భాధ్యత కోసం, సమాజం కోసం. కుటుంబం కోసం. అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ, ఆత్మీయతను పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టపడుతూ, కోవొత్తిలా తాను కరుగుతూ, వెలుగును పంచుతూ, తన ఇంటిని సంతోషంగా ఉంచే ప్రతి మహిళా ఆదర్శనీయం అని తెలుపుతూ అలాంటి ఆదర్శ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి దివాకర్ రెడ్డి,సీఐ జయ నాయక్, వార్డు కౌన్సిలర్లు శారద, శ్రీలక్ష్మి, నసీమ, ప్రశాంతి, జ్యోతి, పోరాళ్ళు గోవిందరాజులు, సంజీవప్ప, చెన్నవీరస్వామి, పోరాళ్ళు శివ తదితరులు, మెప్మా %పీజ% నారాయణరెడ్డి, వారి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, %×జణూ% సూపర్వైజర్ అంజనమ్మ, ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**నెల్లూరు మార్చి 08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా







అధ్యక్షురాలు లక్ష్మిసునంద ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మహిళా నాయకురాళ్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మహిళలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆతరువాత కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పలువురు మహిళలను పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల గురించి, వారికి అందించిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడుకునే హక్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. మహిళలకు పదవులు ఇవ్వడం, రిజర్వేషన్లు కల్పించడంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో వ్యవహరించారని చెప్పారు. మహిళాదినోత్సవ వేడుకలకు సంబ్యాధించిన ర్యాలీని ఆశా, అంగన్‌వాడీ వర్కర్లుతో జరుపుకునే దుస్థితి టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. మహిళలను మోసం చేసిన ఏ ఒక్కరూ మనుగడ సాధించినట్లు చరిత్రలో లేదన్నారు. మహిళలను మోసం చేసిన చంద్రబాబు తన గోతిని తానే తవ్వుకున్నాడని తెలిపారు. అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి నేడు ఆడబిడ్డ నిధి అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ఉచిత గ్యాస్ తుస్సుమందని, చంద్రబాబు పేరు చెప్పి బస్సు ఎక్కితే ఎక్కిన చోటే దించేస్తున్నారని చెప్పారు. ఇలా మహిళలను మోసం చేసిన సీఎం చంద్రబాబుకు మహిళాదినోత్సవం నిర్వహించే అర్హత, హక్కు లేదన్నారు. మహిళా దినోత్సవం రోజు కూడా చంద్రబాబు గురించి మాట్లాడుకోవడం మన దౌర్భాగ్యం అంటూ కాకాణి వ్యాఖ్యానించారు. పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని మహిళలు లేకుంటే ప్రపంచమే లేనటువంటి పరిస్థితి అని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పురుషులతో పాటుగా మహిళలకు సమాన హక్కు ఇచ్చి తీరాలన్న ఉద్దేశంతోనే వారికి స్థానిక సంస్థలలో 50శాతం కేటాయించడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళలకు ఎల్లవేళల అండగా ఉంటుందని వారి సంక్షేమం కోసం ఎందాకైనా పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాధ్యతకు మారుపేరు మహిళ అని కొనియాడారు. విద్యలో మహిళలలే అధికశాంతం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా గమనిస్తే రాజకీయాల్లో కూడా మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. తమ పార్టీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మహిళలు భవిష్యత్తులో మరింత ఉన్నతస్థితికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనంఅరుణమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలని, వారి హక్కులను కాపాడాలని..ఈ లక్ష్యాన్ని సాధించడానికి మహిళాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మిసునంద మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం వంద రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రస్తుత కటమి ప్రభుత్వంలో చంద్రబాబు సూపర్‌సిక్స్ అని చెప్పి దూపర్ సిక్స్ చేశారని ఎద్దేవా చేశారు. నేటికి కూడా ఒక్క పథకం కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. మహిళలు అన్ని విధాలుగా సంతోషంగా ఉండాలంటే భవిష్యత్తులో మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ నాయకురాలు పూజితారెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు రాజకీయంలో పురుషులకు సమానంగా అవకాశం కల్పించి వారికి పదవులు అప్పగించారన్నారు. పార్టీ జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు, కార్పోరేటర్ మోయిళ్లగౌరి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. అందుకే మహిళల హృదయాల్లో వైఎస్ జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పోరేటర్లుతో పాటు పలువురు పార్టీ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

### పోలీసుల ఆధ్వర్యంలో

## మహిళా దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట మార్చి08 సూర్య న్యూస్** పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ట్రైనీ ఎస్పీ మనీషా రెడ్డి,ఏసీబీ తిలక్, సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో చిల్లకల్లు రోడ్డు నుండి స్కూల్స్ మరియు కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి,ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకుని మానవహారం నిర్వహించారు. అనంతరం వివిధ రంగాలలో నిపుణులైన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అంగన్వాడి, డ్వాక్రా, సాధికారిక సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, కొటారు సత్యనారాయణ ప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి రమేష్, పేరం సైదీశ్వరరావు, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు, కృష్ణ, పితాని శ్రీనాథ్, నూకల బాలకృష్ణ, కోటగిరి సుధాకర్ మరియు అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు మార్చి 08 సూర్య న్యూస్ :** ప్రగతి మైత్రి మహిళా సంఘం మరియు సంచార జాతుల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ప్రగతి మైత్రి మహిళా సంఘం ప్రెసిడెంటు కమల, ప్రాజెక్ట్ డైరెక్టర్ నూర్జహాన్, సంచార జాతుల మహిళా సంఘం మరియు గుంతకల్లు హాస్పెటల్ డెవలప్మెంట్ మెంబర్ ఇందిరమ్మ పాల్గొనడం జరిగింది. డాక్టర్ హిమ బిందు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల





యొక్క పనితీరును అభినందించారు. మహిళలు అంటే తక్కువ భావం ఉండకూడదని మహిళలను ఉన్నత శిఖరాలను అధిరోగించాలని పేర్కొన్నారు. ప్రగతి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ నూర్జహాన్ మాట్లాడుతూ మహిళలు ఆదాయ అభివృద్ధికి మూలం అని, మగవారి కంటే ఆడవారే బాగా కష్టపడి ఆదాయ అభివృద్ధిలో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ నూర్జహాన్ ,ప్రాజెక్ట్ మేనేజర్ రమేశ్ , ప్రగతి మైత్రి మహిళా సంఘం కమ్యూనిటీ సభ్యులు మరియు సంచార జాతుల మహిళా సంఘం అలాగే సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళ వివాహానికి 25 కేజీ ల బియ్యం

## సహాయం చేసిన డాక్టర్ సుంకన్న



**డోన్ మార్చి 08 సూర్య న్యూస్** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ ప్రభుత్వ వైద్యుడు గైనకాలజిస్ట్ యశోద హాస్పిటల్ వైద్యుడు సుంకన్న పట్టణానికి చెందిన ఒక పేదింటి కుటుంబంలోని మహిళ వివాహం కి ఆర్థిక పరిస్థితి బాలేదని చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం ప్యాకెట్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వారు డోన్ పట్టణంలో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు తన ద్వారా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## మహిళా దినోత్సవం


**చింతలపూడి మార్చి 08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఆధ్వర్యంలో చింతలపూడి నగర పంచాయితీ కమిషనర్ డి. పావని ని ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా విజయాలు సాధిస్తున్నారని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ని దుశ్శాలువ తో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసారు. కమిషనర్ కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత ఛైర్మన్ ఎ.అప్పారావు, కన్వీనర్ కె. నాగ చిన్నారావు, ట్రెజరర్ జె. విశ్వేశ్వర రావు , సభ్యులు ఎన్ . తేరెజమ్మ, టి. అప్పారావు, టి. విజయనంద్, ఎం. సత్యేంద్ర కుమార్, కె. శేషగిరి రావు, ఎస్ .సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన అధికారులు, మహిళలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు**

**చిన్నగొట్టిగల్లు మార్చి 08 సూర్య న్యూస్ :** యర్రావారిపాలెం మండలంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి అధికారులు, మహిళలు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మహిళ దినోత్సవం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు వేల సంవత్సరం అక్టోబర్ 2వ తేది మహిళలకు స్వయం సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే చెందుతుందని అన్నారు. అంతేకాకుండా ఆస్తిలో మహిళలకు హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతుంది అన్నారు అంతేకాకుండా మహిళలు ఆర్థికంగా,విద్య, వైద్యం, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ముందు ఉండాలనే ద్రుడ సంకల్పంతో మహిళలకు భరోసా కల్పించిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు నాయుడుని కొనియాడారు . ప్రతి పురుషుడు కి వెన్నుముక లాంటి వారు మహిళలని... స్త్రీ లేనిదే లోకం లేదన్నారు. ఈ శుభదినం







సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలంకు 43 స్వయం సహాయక సంఘాలకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4 కోట్ల 35 లక్షల 91 వేల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలు స్వయం ఉపాధి ద్వారా అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు నిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు మరెన్నో గొప్ప అవకాశాలను ఈ కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కూటమి ప్రభుత్వం నాయకులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 09 మార్చి, 2025

## మహిళలు అన్ని రంగాలలో
# ముందుండాలి

**పంచాయతి సెక్రటరీ శ్యామలమ్మ**

**సి.బెళగల్ మార్చి 08 సూర్య న్యూస్** మండలంలోని గుండ్రేవుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ ,గ్రామ సర్పంచ్ ఆర్ మాధవి, ఎంపిటిసి సభ్యులు నూర్జహాన్ ఆధ్వర్యంలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలకు పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పంచాయతి సెక్రటరీ శ్యామలమ్మ మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో రాణించాలని,అన్ని ఉద్యోగాలలో ముందుండాలని, ప్రతి కార్యాలయాలలో మహిళలకు కనీస సౌకర్యాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని,మహిళల గురించి మాట్లాడుతూ మహిళలు పుట్టుకతోనే కష్టాలను అనుభవిస్తారని అందుకే మహిళలకు ఓపిక ఎక్కువగా ఉంటుందని, ప్రతి కుటుంబం మహిళ ద్వారానే అభివృద్ధి చెందుతుందని, మహిళలను ఉద్దేశించి అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు వివిధ ఆటల పోటీలను లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ మొదలగు ఆటలను నిర్వహించి వారికి బహుమతులను ప్రధానం చేశారు, అనంతరం గ్రామ సర్పంచ్ మాధవిని, ఎంపిటిసి నూర్జహాన్ ను పంచాయతి సెక్రటరీ శ్యామలమ్మను సచివాలయ సిబ్బంది శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు గ్రామంలో గల సీనియర్ నాయకులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు,ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ భారతి, పశువైద్యులు చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ చందు,డిజిటల్ అసిస్టెంట్ సత్యరాజు, తదితరులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.





## మహిళలకు అండగా పోలీస్ శాఖ

**నంద్యాల మార్చి 08 సూర్య న్యూస్:** అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పోటీ పడుతున్నారు అని నంద్యాల అడిషనల్ ఎస్పీ మంద జావళి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది సహకారంతో జిల్లా మహిళా పోలీసులతో ర్యాలీ నిర్వహించారు. నంద్యాల పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కళ్యాణ మండపం నుండి వై జంక్షన్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపల్ ఆఫీస్ వద్ద మానవహారంగా ఏర్పడి భేటీ బచావో భేటీ పడావో , స్త్రీలను గౌరవిద్దాం సమాజ అభ్యున్నతికి తోడ్పడుతాం అంటూ నినాదాలు చేయడం జరిగింది అనంతరం తిరిగి రాజారెడ్డి కళ్యాణమండపం వద్దకు ర్యాలీగా కొనసాగుతూ మహిళా దినోత్సవం గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మహిళల పై అఘాయిత్యాల పెరుగుతూనే ఉన్నాయి. కొందరు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు చెబుతున్నారు. మరికొందరు పరువు, భయం ఇతర వాటిని దృష్టిలో పెట్టుకొని తమలో తామే కుమిలిపోతున్నారు. అలాంటి వాళ్లకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో మహిళలు సాధించిన ప్రగతిని, తమ హక్కుల గూర్చి, చట్టాలు గూర్చి తెలుసుకోవాలి అని అన్నారు. మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు జయరాములు ,రమేష్ కుమార్ మరియు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా , సబ్ ఇన్స్పెక్టర్ కుమారి మరియు జిల్లాలోని మహిళా పోలీసులు మరియు గ్రామ, వార్డు మహిళ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సర్వం మహిళా మూర్తులే

**మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**: ఎమ్మెల్యే సత్యానందరావు**

**సేవలు అందిస్తున్న పలువురు మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే**

**కొత్తపేట మార్చి 08 సూర్య న్యూస్ :** సర్వం మహిళా మూర్తులేనని వారులేనిదే సృష్టి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట పంచాయితీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యానందరావు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్ర దేవతా అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారు అని తెలిపారు.అలాంటి స్త్రీలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజే స్తున్నానన్నారు. అమ్మగా సోదరిగా భార్యగా మగవారి జీవితానికి తోడుగా ఉండే స్త్రీ కి ఈ రోజు ఒక్కరోజే కాదు ప్రతి రోజూ మహిళా దినోత్సవమే అని తెలియజేస్తున్నానని తెలిపారు.మహిళలకు తగిన గౌరవం, మర్యాద, గుర్తింపు ఇవ్వమడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యం,విద్యకు మూలమైన సరస్వతీ అమ్మవారు కూడా మహిళే అని వివరించారు.మహిళల అభివృద్ధి కోసం ఎన్నికలకు ముందు మహాశక్తి పథకాలు ప్రవేశపెట్టామని తెలిపారు.మహిళలు ఉద్యోగం చేస్తారని,కుటుంబాన్ని చూసుకుంటారని చెప్పారు.మన దేశానికి మూలమైన రాష్ట్రపతి కూడా మహిళే అని,మన రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడే బాధ్యత కూడా ఒక మహిళా మంత్రి హోమ్ మంత్రి వంగలపూడి అనిత,దేశ ఆర్థిక వ్యవస్థను నడిపే నిర్మలా సీతారామన్ మహిళ అని గుర్తు చేశారు.మహత్తరమైన శక్తి ఉన్న మహిళా లోకానికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.అనంతరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ మరియు ఇతర కార్యాలయాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సత్యానందరావు,ఆకుల రామకృష్ణ లు కలసి దుశ్శాలువాలతో సత్కరించారు.అలాగే మేమెంటో లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# మహిళా మీకు పాదాభి వందనం.. జే.ఏ.సి చైర్మన్ జోడాల

**తాళ్ళపూడి మార్చి 08 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలలో అత్యున్నత స్థాయిలో ఉన్న మహిళలను గౌరవిస్తూ ఇలా అన్నారు భారతదేశానికి స్వతంత్ర్యం రాకముందు స్త్రీలు సమాజంలో అనేక వివక్ష లకు , అసమానతలకు, అణిచివేత లకు,అన్యాయాలకు, దోపిడీలకు గురైనారు స్వతంత్రానంతర భారతదేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు విముక్తి కొరకు పోరాడిన మొదటి పోరాట యోధుడు ఎవరో ఆలోచించాలి. అది మరెవరో కాదు భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ ఆయన వారసత్వం మరియు సామాజిక హోదా చట్టాలలో సమాన హక్కులు కల్పించడం ద్వారా సామాజిక మరియు ఆర్థిక అణచివేత నుండి మహిళలకు విముక్తి కల్పించాలని ఆలోచించిన మహనీయుడు, మార్గదర్శికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి న్యాయ మంత్రిగా బాబాసాహెబ్ అంబేద్కర్ సమగ్ర హిందూ కోడ్ బిల్లును రూపొందించారు మరియు స్త్రీలకు అనుకూలంగా ఆస్తి హక్కు,వివాహం, పోషణ మరియు వారసత్వ సమస్యలపై సమూల మార్పులను తీసుకువస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించిన సంస్కరణలు హిందూ ధర్మాలను మరియు సంప్రదాయాలను ఉల్లంఘిస్తాయని భావించి మహిళలకు సమాన ఆస్తి హక్కులను మంజూరు చేస్తూ వివాహ పరిష్కారాలను వ్యతిరేకించిన సంప్రదాయవాద జాతీయ నాయకుల నుండి తీవ్ర వ్యతిరేకత ను ఎదుర్కొన్నాడు అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ హిందూ కోడ్ బిల్లుపై సంతకం చేసేందుకు నిరాకరించారు. బిల్లు కు మార్గదర్శకుడైన డా.బి.ఆర్. అంబేద్కర్ తీవ్ర నిరాశతో న్యాయ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. తద్వారా మహిళా విముక్తి కోసం పోరాడుతూ కేబినెట్ కు రాజీనామా చేసిన తొలి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా నిలిచారు. ఆ తర్వాత ఆయన ప్రతిపాదించిన కొన్ని సంస్కరణలు చట్టాలలో చేర్చబడ్డాయి. భారతీయ స్త్రీలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కుల కోసం తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా త్యజించిన గొప్ప దార్శనికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ని తప్పకుండా స్మరించుకోవాలి అంటు మహిళలందరికీ ముఖ్యంగా భారతీయ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. తెలియ జేస్తునట్లు చెప్పారు వివక్ష లేని సమాజాన్ని సృష్టించడానికి ప్రతి మగాడు తన కుటుంబంలో,తన కార్యాలయాలము లో మరియు సమాజంలో స్త్రీకి మరింత ధైర్యాన్ని ఇచ్చి వివక్ష లేని ప్రపంచాన్ని నిర్మించాలని ఆయన కోరారు .




## అంబరాన్నంటిన మహిళా దినోత్సవ సంబరాలు

**జగ్గయ్యపేట మార్చి08 సూర్య న్యూస్** స్థానిక ఉక్కు కళావేదికలో జగ్గయ్యపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సివిల్ జడ్జ్ శోభారాణి, మనీషారెడ్డి ఐపీఎస్ ఏసీపీ తిలక్,రాంకో సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ సతీమణి శ్రీవత్సవ మమత,తేజశ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జయశ్రీ, మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమానికి సభా అధ్యక్షత వహిస్తూ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.న్యాయమూర్తి శోభారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మరింతగాఎదగాలనిఆకాంక్షించారు.ఆడబిడ్డలను గౌరవించినప్పుడే సమాజం సుఖ శాంతులతో వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే తాతయ్య అన్నారు.మాజీ మంత్రి రఘురామ్ మాట్లాడుతూ మహిళలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు.మహిళల చదువు తోనే సమాజాభివృద్ధి,మహిళాభ్యదయమని అన్నారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేందర్ రావు మాట్లాడుతూ మహిళల సాధికారతను గౌరవించే ఇలాంటి కార్యక్రమం చాలా ఆనందదాయకమని అన్నారు.రాంకో సిమెంట్స్ మమత,సీనియర్ డాక్టర్ జయశ్రీ,మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ మాట్లాడుతూ మహిళాశక్తి మరింతగా పురోగమనం చెందాలని ఆకాంక్షించారు.మెప్మా గ్రూపు వారు చేసిన నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ చూపిన మహిళలను గుర్తించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంచేటి గీతా రాణి, వెదులాపురి అలేఖ్య, నోముల స్వప్న, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు గారు, నకరికంటి వెంకట్ గారు, సంగెపు బుజ్జి బాబు,వివిధ కాలేజీల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




## మహిళా అభివృద్ధి...
# సమిష్టి కృషి ద్వారానే సాధ్యం - కర్లపాటి

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 08 సూర్య న్యూస్ :** మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలతో ఐక్యంగా కృషి చేయవలసిన అవసరం ఉందని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి కార్యక్రమాన్ని తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంవత్సర కాలం పాటు అంతర్జాతీయ సమాజం మహిళల మరియు బాలికల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ భారత మహిళలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కొంతమేరకు పురోగతి సాధించినప్పటికీ ఇంకా విభిన్న సవాళ్లను ఎదుర్కొంటున్నారని ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆర్థిక అస్థిరత, సామాజిక నిబంధనలు వారి పురోగతికి అడ్డంకులుగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ మహిళలు బాలికలు అట్టడుగున ఉన్నారన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను విస్తరించటం, స్కాలర్షిప్లను అందించటం, డిజిటల్ అభ్యాస పరిష్కారాలను ప్రోత్సహించడం ద్వారా ప్రతి బాలిక నాణ్యమైన విద్యను పొందేలా చూడాలన్నారు. ప్రసూతి ఆరోగ్య సేవలను మెరుగుపరచటం, అవగాహన ప్రచారాలను బలోపేతం చేయటం మారుమూల ప్రాంతాలలో సైతం వైద్య సౌకర్యాలు లభ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, సూక్ష్మ ఆర్థిక అవకాశాలను చేరువచేయటం, వృత్తి శిక్షణలో అవకాశం కల్పించడం ద్వారానే మహిళల ఆర్థిక సాధికారత సాధ్యపడుతుందన్నారు. చట్టపరమైన హక్కులు, హింస నుండి రక్షణ మరియు న్యాయం పొందడంపై గ్రామీణ మహిళలకు మరింత అవగాహన పెంచవలసిన ఆవశ్యకత ఉందన్నారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే అవకాశాలన్నింటినిపరిశీలించాలన్నారు.భావస్వారూప్యం కలిగిన సంస్థలు, వ్యక్తులు, మీడియా, ప్రభుత్వ సంస్థలు, స్త్రీ మరియు బాలికల గౌరవం, సమానత్వం, సాధికారతతో అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.



## మహిళా దినోత్సవ సందర్భంగా...
# థెరిస్సమ్మకు సన్మానం

**చింతలపూడి మార్చి 08 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యోగ విరమణ చేసి గత ఐదు సంవత్సరముల నుండి చింతలపూడి ప్రభుత్వాసుపత్రి వద్దకు వచ్చే రోగులకు ఉచిత సేవలందిస్తూ రోగులు, చింతలపూడి ప్రాంత ప్రజల అభిమానాన్ని కోరుకున్న సేవకురాలు ఎన్ .థెరిస్సమ్మ సేవలను గుర్తించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా), సిఐటియు ఆధ్వర్యంలో చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో మదర్ థెరిస్సా విగ్రహం ముందు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దీప్తి పాల్గొని థెరిస్సమ్మను శాలువాతో సత్కరించారు. మహిళా సంఘం నాయకురాలు కస్తూరి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు ఎం. వరలక్ష్మి దేవి మాట్లాడుతూ మహిళలు పోరాడి హక్కులు సాధించుకున్న రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా గుర్తించబడిందని, సమాజంలో ప్రతి మహిళ మహిళలకు ఉన్నటువంటి హక్కులను తెలుసుకొని ప్రశ్నించవలసినటువంటి సమాజంలో నేడు మహిళలు ఉన్నారని, మా మహిళ సంఘం నుండి రోగుల సేవకురాలు థెరిస్సమ్మకు సన్మానం చేయడం గర్వపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కురిసెట్టి అనురాధ, పెరుగు గోపి లక్ష్మి, సిఐటియు నాయకులు ఆర్వీఎస్.నారాయణ, నత్తా వెంకటేశ్వరరావు, ధర్మారావు, జన విజ్ఞాన వేదిక నాయకులు పి. పాండురంగారావు, ఎస్ సూర్య కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మరమ్మత్తులు చేపట్టిన
# విద్యుత్ అధికారులు

**సి.బెళగల్ మార్చి 08 సూర్య న్యూస్** మండలంలోని అన్ని గ్రామాలలో రెండవ శనివారం దృష్ట్యా విద్యుత్ అధికారులు మరమ్మత్తుల నిమిత్తం కరెంటు స్తంభాల చుట్టూ ముళ్ళ కంపను తొలగించడం,కరెంటు సరాఫరాను సరి చూసుకోవడం, వోల్టేజ్ సరాఫరాను సరి చూసుకోవడం మొదలగున్నవి విద్యుత్ ఏడి జాన్సన్, ఏఈ సుకుమార్ విద్యుత్ సిబ్బందితో పరిశీలించారు. ఏ ఈ సుకుమార్ మాట్లాడుతూ ఎనగండ్ల అడ్డరస్తా దగ్గర ఏబి స్విచ్ ను ఏర్పాటు చేశామని ఈ స్విచ్ ద్వారా అత్యవసర పరిస్థితులలో ఆన్ ఆఫ్ చేయుటకు ఉపయోగపడుతుందని అంతేకాకుండా తుంగభద్ర డ్యాంపై ఉన్న స్కీములకు కూడా ఉపయోగపడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మరమ్మత్తుల కార్యక్రమంలో విద్యుత్ ఏడి జాన్సన్, ఏ ఈ సుకుమార్ లైన్మెన్లు, సహచర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా...
# సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

**ధర్మవరం మార్చి 08 సూర్య న్యూస్** పట్టణంలో విలేకరు సమావేశంలో సిఐటియు నాయకులు బాషా, టీ అయుబ్ ఖాన్. ఎల్ ఆదినారాయణ ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు మారుతి ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు వి.వెంకటస్వామి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ధర్మవరం ప్రాజెక్ట్ కార్యదర్శి డి.చంద్రకళ, మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76,సంవత్సరాలు అయినప్పటికి. దేశవ్యాప్తంగా మహిళలపైన లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. లాయర్లు. ఉద్యోగులు.కార్మికులు. అనే తేడా లేకుండా మహిళలు పనిచేసే ప్రదేశాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయి. మనదేశంలో ప్రతి ఏటా నమోదవుతున్న నేర గణంకాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇక మన రాష్ట్రంలోఅయితే మహిళలపై ఏదైనా అఘాయిత్యం జరిగితే మూడు వారాల్లో శిక్ష పడే విధంగా చేస్తామని 2019లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రకటించారు ఈ మేరకు దిశా చట్టాన్ని తెచ్చారు ఆచరణలో అవేవి అమలు కాలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల్లోపు నిందితులకు శిక్ష ఖరారు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి అనిత గారు ప్రకటించారు. ప్రకటనలయితే ఈ రకంగా ఉంటున్నాయి. కానీ ఆచరణ మాత్రం నామమాత్రమే అని అన్నారు. ధర్మవరం సమీపంలో 2020 డిసెంబర్ 24వ తేదీ ఒక యువతిని అత్యాచారం చేసి హత్య చేశారు ఈ కేసు ఇంకా విచారణ దశలోనే ఉంది. అప్పట్లో పెద్దఎత్తున ఈ అంశంపై ఆందోళనలు జరిగాయి. దీన్ని తాత్కాలికంగా సద్దుమణించేందుకు వారి కుటుంబ సభ్యులతో ఒకరికి ఉద్యోగం ఇచ్చారు కానీ నిందితులకు ఇప్పటివరకు శిక్ష పడలేదు. మన ఉమ్మడి జిల్లాల్లో కేసులు నమోదుఅయినప్పటికీ. ఆర్థిక సహకారం తోడ్పాటు అందిన వారి సంఖ్య నామమాత్రంగా ఉండటం గమనార్హం మహిళలపై దాడులు జరుగుతున్నాయి అంటే అధికారాన్ని ఏలుతున్న నాయకులు చట్టాలను అమలు చేయడంలో విఫలం కావడంతో కనీసం రాజ్యాంగాన్ని రక్షించే పరిస్థితులలో కూడా అధికార పార్టీలు లేనందున అనేక ప్రదేశాలలో దాడులు జరుగుతున్నాయని ఇప్పటికైనా భారతదేశంలోని మహిళలను కాపాడాల్సిన బాధ్యత అధికార పార్టీల పైన ఉన్నదని వారు తెలియజేశారు చట్టాలను కట్టుదిట్టం చేసి మహిళల పైన దాడులు చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి. బాధిత మహిళలకు కాపాడి. వారికి న్యాయం చేకూర్చే బాధ్యత ప్రభుత్వాలదేనని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఆయాల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ నాగవేణి, సిఐటియు కార్మిక సంఘం నాయకులు జయమ్మ వేదవతి ,ఫాతిమా, పర్యాన,, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



### డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజును చెల్లించడానికి
# సమయం పెంచాలి : ఎస్ఎఫ్ఐ

హిందూపురం మార్చి 08 సూర్య న్యూస్ శ్రీకృష్ణదేవరాయ ఎస్కే యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు దాదాపు 7వేలకు పైగా ఉంటున్నారు సోమవారం




విద్యార్థులకు డిగ్రీ సెమిస్టర్ ఫీజు చివరి రోజుగా కావడంతో అప్పర్ ఐడి ఎన్రోల్ చేసుకోవడంలో చాలా లేట్ అవ్వడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువు పెంచాలని హిందూపురం పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హిందూపురం పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సుమారు 7వేలకు పైచిలుకు ఉన్నారని తెలిపారు. సోమవారం పరీక్ష ఫీజు చెల్లించడానికి చివరి రోజు కావడంతో కనీసం 20 నుంచి 30% విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించలేదని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అప్పర్ ఐడి అప్లోడ్ చేయాలని ఫీజు కట్టేటప్పుడే ఇది జరగాలని తెలపడం వలన విద్యార్థులు అప్పర్ ఐడి క్రియేట్ చేయాలంటే ఆధార్ కార్డుకు ఉన్న నెంబర్ లింకుకు ఓటీపీ రావడం జరుగుతుంది. చాలామంది విద్యార్థులు వారి ఆధార్ కార్డుకు లింక్ అయిన నెంబర్ వారి దగ్గర లేకపోవడంతో ఆధార్ కార్డును మొబైల్ నెంబర్ అప్డేట్ చేసించుకోవడం కోసం టైం తీసుకోవడం జరుగుతుందన్నారు, దానికోసం దాదాపు 15 నుంచి 20 రోజులు పట్టడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్క విద్యార్థి అపార్ ఐడి క్రియేట్ చేయాలంటే కనీసం ఐదు నిమిషాలు పైబడి పడుతున్నది.అదే విధంగా కొంతమంది విద్యార్థులు అపార్ ఐడి రెండు రోజులు చేసుకోవడానికి ఆధార్ కార్డుతో లింక్ అయినా నెంబర్ వారి దగ్గర లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు దానికోసం ఒక ప్రత్యామ్నాయం చూడాలని తెలిపారు.కావున విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి ఎస్కే యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు మరియు ఎస్కే యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ లోకేష్ డిగ్రీ పరీక్ష ఫీజు విద్యార్థులు చెల్లించడానికి సమయం పెంచాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పరీక్ష ఫీజు సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రమణ, దిలీప్,మహేష్, సురేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కుట్టుమిషన్ల ట్రైనింగ్ పారంభోత్సవం చేసిన
## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలెక్టర్ ఓ ఆనంద్


నెల్లూరు/ కోవూరు మార్చి08 సూర్య న్యూస్ నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం లేగుంటపాడు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సందర్భంగా



ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలెక్టర్ ఓ ఆనంద్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో కుట్టుమిషన్ ట్రైనింగ్ ఇవ్వడం ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవం అని చెప్పారు. మీ కుట్టు మిషన్ అందరూ ట్రైనింగ్ తీసుకొని ఇంకా మెరుగుపరచాలని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం తెలిపారు కుట్టు మిషన్ కలెక్టర్ చేతుల మీదుగా చేశారని స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా జిల్లా స్థాయిలో మన ప్రభుత్వం రాగానే మొదలు పెట్టామని మహిళలకు ఇంకా ఎన్నో చేస్తారని అన్నారు.

### టెన్త్ పరీక్షలు బాగా రాయాలని కిట్ అందజేసిన
# కమతం శీనాథ్ యాదవ్

విడవలూరు మార్చి 08సూర్య న్యూస్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు విడవలూరు జనసేన మండల్ పార్టీ అధ్యక్షుడు కమతం శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో



టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రాస్తున్న సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు కావాల్సిన పరికరాలను అందజేసిన ముఖ్యఅతిథిగా ఎస్సై నరేష్ విచ్చేశారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరికరాలను అందజేసి. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ మాట్లాడుతూ టెన్త్ ఎగ్జామ్స్ బాగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు అలాగే ఎగ్జామ్స్ అయిపోయిన తర్వాత పిల్ల దగ్గరే ఉండి ఎక్కడికి వెళ్లకుండా ఉండాలని కోరారు. ఇంకా ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు కమతం శ్రీనాథ్ మాట్లాడుతూ టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ బాగా రాయాలని ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు మంచి పేరు ఉత్తీర్ణత తేవాలని అన్నారు. మేము ఈ పాఠశాలలో చదివి మీకు ఈ పరికరాలు అందజేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులువై వెంచురామయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వెంకీ, హరి, ఏడుకొండలు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తెలుగుదేశం పార్టీ
## అండగా నిలుస్తుంది:ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

డోన్ మార్చి 08 సూర్య న్యూస్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ



సూర్యప్రకాశ్ రెడ్డి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల అర్జీలను వారి ద్వారా స్వీకరించి వాటిని పరిష్కరించేలా ఆ శాఖలకు చెందిన అధికారులకు సూచించి వాటిని పరిష్కరిస్తామని డోన్ నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన ఎక్కువ ఫిర్యాదులలో సెల్ ఫోన్ సిగ్నల్స్ సమస్య దాదాపుగా 30 గ్రామాలలో ఉందన్న విషయాన్ని గుర్తించి నేడు ఆ సమస్యను దాదాపుగా 75% పూర్తి చేయడం జరిగిందని త్వరలో మిగిలిన మొత్తం సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఆయన మహిళా దినోత్సవం సందర్భంగా డోన్ నియోజకవర్గ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ డోన్ నియోజకవర్గంలోని మహిళలకు సచివాలయంలో ఆన్లైన్లో కుట్టు మిషన్ నేర్చుకొనుటకు తమ పేరును నమోదు చేసుకున్నట్లయితే వారికి తెలుగుదేశం ప్రభుత్వం తరఫున ఆరు నెలల శిక్షణను ఇచ్చి వారికి కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్క డోన్ నియోజకవర్గ మహిళ సద్వినియోగం చేసుకోవాలని మహిళల ఆర్థికంగా నిలబడి కుటుంబానికి అండగా నిలిచే విధంగా మహిళలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కసాగరం లక్ష్మీరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

రాయదుర్గం మార్చి 08 సూర్య న్యూస్ అక్షరం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో అలుపెరగక ప్రగతిపథంలో దూసుకెళ్తున్న నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాయదుర్గం పట్టణం లో స్థానిక బాలికల కళాశాల హాస్టల్లో విద్యార్థులు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, లింగ సమానత్వం కోసం వాదిస్తూనే మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించే ప్రపంచ దినోత్సవం. ఇది పురోగతిని జరుపుకోవడానికి, కొనసాగుతున్న సవాళ్లపై అవగాహన పెంచడానికి మరియు మరింత సమ్మిళిత ప్రపంచం వైపు చర్యను నడిపించడానికి ఒక సమయం.?నీరు ప్రాణం – కానీ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు మరియు బాలికలకు, ఇది రోజువారీ భారం కూడా. ప్రపంచవ్యాప్తంగా మూడు ఇళ్లలో రెండు ఇళ్లలో, మహిళలు మరియు బాలికలు తమ కుటుంబాల కోసం నీటిని సేకరించే బాధ్యతను ప్రధానంగా కలిగి ఉన్నారు తరచుగా ప్రతిరోజూ చాలా దూరం నడిచి దానిని తీసుకురావాలి. ఈ అలసిపోయే మరియు సమయం తీసుకునే పని వారి విద్య, ఉపాధి మరియు నాయకత్వ పాత్రలకు అవకాశాలను దోచుకుంటుంది, వారి సామర్థ్యాన్ని



పరిమితం చేస్తుంది.వాతావరణ సంక్షోభం ఈ భారాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది. కరువులు, వరదలు మరియు తీవ్రమైన వాతావరణ సంఘటనలు నీటి వనరులను క్షీణింపజేస్తున్నాయి, మహిళలు స్వచ్ఛమైన నీటి కోసం మరింత దూరం ప్రయాణించాల్సి వస్తుంది. కొన్ని ప్రాంతాలలో, వాతావరణ ప్రేరిత నీటి కొరత ఆహార అభద్రత, స్థానభ్రంశం మరియు లింగ ఆధారిత హింసకు దారితీస్తుంది, ఎందుకంటే అరుదైన వనరుల కోసం పోటీ తీవ్రమవుతుంది ప్రపంచం అపూర్వమైన పురోగతి సాధించింది, కానీ ఏ దేశమూ లింగ సమానత్వాన్ని సాధించలేదు. అందుకే మేము ప్రపంచవ్యాప్తంగా నీరు మరియు పారిశుద్ధ్య నిర్వహణలో మహిళలు మరియు బాలికల ప్రమేయాన్ని పెంచడానికి, సామాజిక నిబంధనలను సవాలు చేయడానికి మరియు విజయానికి వ్యవస్థాగత అడ్డంకులను ఎదుర్కొంటున్న మహిళలందరి గొంతులను విస్తృతం చేయడానికి భారత జాతీయ మహిళా సమాఖ్యగా కృషి చేస్తున్నాము. ఇప్పటికే విద్యార్థులు మహిళలపై అత్యాచారాలకు ప్రతి చోట హింసకు గురవుతున్నారు ఎన్నో చట్టాలు వచ్చినప్పటికీ ఇప్పటికీ మహిళలతో రక్షణ లేకుండా పోయింది గర్వంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటూనే దీనంగా ఎక్కడో ఒకచోట మహిళలపై అత్యాచారాల జరుగుతున్న దాన్ని తలుచుకుని బాధపడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి మహిళా భద్రతకు మరిన్ని అడుగులు వేయాలని మహిళా దినోత్సవ సందర్భంగా ఆయా ప్రభుత్వాలను కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ డబ్ల్యు నియోజకవర్గ ఉపాధ్యక్షులు వసంత కోమల ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఏఐవైఎఫ్ అనంతరం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకురాలు యోగేశ్వరి జ్ఞానేశ్వరి AISF — AIYF రాజు తరుణ్ సంతోష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి ఆకాశమే హద్దు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు
మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ టౌన్ మార్చి 0 8 సూర్య న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మహిళ శక్తికి ఆకాశమే హద్దు అని



తెలిపారు.తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో, రాష్ట్రాభివృద్ధిలో అతివల పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. మహిళలకు షహనాజ్ బేగం స్ఫూర్తి ప్రదాత అని అభివర్ణించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.1977 నుంచి ప్రతి ఏడాది మార్చి 8న మహిళల్లో స్ఫూర్తి నింపే ఇతివృత్తంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడంలో పాటు విశిష్ట సేవలు అందించిన మహిళామణుల సేవలను భాస్కర్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజాభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధిలోనూ మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు సాధించిన సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక విజయాలకు ప్రతీకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తారని అన్నారు. మహిళలకు సమాన హక్కులతో పాటు అవకాశాలతో కూడిన స్థిరమైన, ప్రశాంతమైన భవిష్యత్తును పొందేందుకు ప్రతిరోజు పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. మహిళలకు అవకాశాలను కల్పిస్తే గొప్ప అద్భుతాలను సృష్టిస్తారని అన్నారు. శాంతి, న్యాయం, సమానత్వం, అభివృద్ధి, లక్ష్యాల సాధనలో మహిళలు ముందుంటున్నారని అన్నారు. పురుషాధిక్య సమాజంలోనూ మహిళలు విద్య, ఉపాధి,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో మహిళలు పోటీపడుతున్నారని అన్నారు. మహిళా శక్తికి అభివందనం చేస్తున్నట్టు తెలిపారు. మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గౌరవించినట్లుగా ప్రతిరోజు సముచిత గౌరవం ఇవ్వాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే గంగమ్మ తల్లి తిరుణాల



లింగాల మార్చి 08సూర్య న్యూస్: మండల పరిధిలోని పెదకూడాల గ్రామ పంచాయతీలో పురాతన ప్రసిద్ధి కాంచిన శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి తిరుణాల మహోత్సవం, ఆదివారం జరగనుంది, ప్రతి సంవత్సరం శివరాత్రి ముగిసిన అనంతరం రెండోవ ఆదివారం ఘనంగా నిర్వహించే అమ్మవారి తిరుణాళ్ళే, లింగాల మండల చుట్టుపక్కల, గ్రామ ప్రజలకు పెద్ద పండగలాగా నిర్వహిస్తారు, ఈ ఉత్సవంలో అమ్మవారి సిరిబండి, భక్తులు భక్తి శ్రద్ధగా సిరిబండి లాగుటకు, పోటీలు పడతారు, ఈ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొంటారు.

# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణరథోత్సవం

(శ్రీశైలం(దేవస్థానం) మార్చి 08 సూర్య న్యూస్ ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం రోజున శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా శనివారం



వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన), గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బస్సులను జెండా ఊపి ప్రారంభించిన శాసనసభ్యులుబత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ మార్చి 08 సూర్య న్యూస్ మిర్యాలగూడ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్,సికింద్రాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ –మెప్మా, స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్ళున్న బస్సులను జెండా




ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.వారు మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని అన్నారు.మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,బి ఎల్ఆర్ బ్రదర్స్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తితో అడుగులు వేస్తున్న గుడ పాడు పంచాయతీ

## స్వచ్ఛ గుడ పాడుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్

కృష్ణా/బ్యూరో చల్లపల్లి మార్చి 08 సూర్య న్యూస్ : వెళ్లడానికే భయంకరంగా ఉండేది రహదారులు పూర్తిగా ధ్వంసమై అతి పెద్ద గుంతలతో ఉంటూ చిన్నపాటి వర్షం మరమ్మతులు చేపించి మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేసి గ్రామస్తులకు త్రాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు








కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి గూడపాడు పంచాయతీనే నిదర్శనంగా నిలుస్తుంది స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తితో పంచాయతీ కార్యదర్శి కొప్పుల అమర్నాథ్ ప్రజలలో చైతన్యాన్ని తీసుకువస్తూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంపొందిస్తూ ముందుకు సాగుతున్నారు పంచాయతీని ప్రగతి పథంలో నిలపాలని ఒక ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దాలని ఒక లక్ష్యంతో ముందుకు సాగుతూ గ్రామాన్ని సుందర గ్రామముగా తీర్చిదిద్దుతున్నారు. గతంలో పంచాయతీ అనేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడేది అలాంటి పంచాయతీని ప్రగతి పథములో నిలుపుతూ గ్రామ ప్రజల సహకారంతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నారు గ్రామంలో గతంలో ఎటు చూసినా చెత్తకుప్పలు కనిపించేవి రోడ్లకు ఇరువైపులా ముళ్ళ పొదలు పెరిగి అటువైపు కురిసిన ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడేది అలాంటి గ్రామాన్ని ఒక స్వచ్ఛత గ్రామముగా తీర్చిదిద్ది అటువైపు అడుగులు వేసేలా గ్రామ ప్రజలను చైతన్య పరచాలని ఆలోచనకు అమర్నాథ్ వచ్చి ఆ ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారు గ్రామంలో రహదారులను అభివృద్ధిపరిచి సిమెంట్ రహదారులుగా తీర్చిదిద్దారు ఇటు చూసిన అభివృద్ధి చెందిన రహదారులే నేడు కనిపిస్తున్నాయి అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలలో అవగాహన పెంపొందించి వారిలో చైతన్యం తీసుకువచ్చిన కృషి ఫలితముగా గ్రామం సుందరముగా తీర్చిదిద్దబడి దర్శనమిస్తుంది. ఎక్కడ చెత్త వదలేయకుండా గ్రామస్థులలో అవగాహన పెంపొందించడం కారణంగా ఎటు చూసినా ఎటు వెళ్లిన అక్కడ చెత్త ఎక్కడపడితే అక్కడ కనిపించని పరిస్థితి ఇది ఇలా ఉండగా గ్రామంలో OHSR ట్యాంకు పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ ఈయన ఒక ప్రక్కన తన ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మరో ప్రక్కన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి కొంత సమయాన్ని కేటాయించి ముందుకు సాగుతున్నారు దీనికి తన తోటి ఉద్యోగులతో పాటు గ్రామస్తుల సహకారం కూడా పూర్తిగా ఉండటం వలన తన లక్ష్యాన్ని చేదించే దిశగా ప్రయాణిస్తున్నారు స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామంలో విజయవంతంగా నిర్వహిస్తూ స్వచ్ఛ సుందర గూడపాడు తీర్చిదిద్దుతున్నారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని సుందర గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న కార్యదర్శి అమర్నాథ్ను గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.స్వచ్ఛత వైపు అడుగులు వేద్దాం గ్రామాన్ని స్వచ్ఛ సుందర గ్రామముగా తీర్చిదిద్దుదాం అనే లక్ష్యముతో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అమర్నాథ్ కోరుతున్నారు.

## అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# స్థానిక సంస్థలు అన్ని ఏకమై సమిష్టిగా పోరాడాలని పిలుపు

**రాయదుర్గం మార్చి 08 సూర్య న్యూస్** రాయదుర్గంలోని దాసప్ప రోడ్డు లోని సామాజిక భవనంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్






చైర్మన్ బొమ్మిశెట్టి వెంకటరమణ బాబు ఆధ్వర్యంలో సామాజి కవేత్తల రాష్ట్రస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మనవల ఆంజనేయులు, విశిష్ట అతిథి మన హక్కులకై పోరాడు సాధించి ఉద్యమ సంస్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఉద్యమ సంస్థలు సామాజిక కార్యకర్తలు ఇతర పార్టీలలో ఉండి సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పోరాటాలుగా కాక ఏకతాటిపైకి వచ్చి బడుగు, బలహీన, పేద వర్గాలలోని న్యాయ పోరాటాలు చేస్తున్న వ్యక్తులతో భారతీయ సంవిధానం 1950, భారతీయ న్యాయ సంహిత 2023, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఆకృత్యాల నిరోధక చట్టం 1989, పట్టాదారుని పాసుపుస్తకం చట్టం 1971, వినియోగదారుల రక్షణ చట్టం 1986, సమాచార హక్కు చట్టం 2005, మొదలగు చట్టాలపై అవగాహన పొంది బాధితులకు న్యాయార్థం, పాలనలో పారదర్శకత, అధికారులలో జవాబు దారీతనం కొరకు ప్రతి సామాజిక కార్యకర్త కృషి చేయాలన్నారు.డాక్టర్ మనవాళ్ళ ఆంజనేయులు మాట్లాడుతూ అఖిలభారత బహుజనుల సంక్షేమ సంఘం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిన్న జాతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని జాతీయస్థాయిలో న్యాయపరమైన హక్కులు భారతీయ సన్నిధానంలో షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కొరకు పొందుపరిచిన 15 ఆర్టికల్స్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు ఉన్న 5 ఆర్టికల్స్, 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అమలుకు నోచుకొనక పోవడం దౌర్భాగ్యం అని, నేడు భారత ప్రభుత్వం రిజర్వేషన్లను సైతం ఎత్తివేయాలని, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న ధోరణి కేంద్ర ప్రభుత్వానిది, ఇది సరి కాదని, నేడు వక్ఫోర్డు రూపురేఖలు కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న తీరు సైతం, ఇప్పటికే ప్రజలు ప్రశ్నించే చట్టాలను ఉదాహరణకు సమాచార హక్కు చట్టాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం చంపేస్తున్నదని అన్నారు. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఏకతాటి పైకి వచ్చి ముందుకు సాగాలని సామాజిక కార్యకర్తలు అందరూ ఆ దిశగా అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవరపల్లి గోపాల్, షేక్ అబ్దుల్లా, అఖిల భారత బహుజన సంక్షేమ సంఘం బెలుగుప్ప కమిటీ అధ్యక్షులు రాముడు, ట్రెజరర్ వన్నప్ప, ఉరవకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు తగ్గుపర్తి మల్లికార్జున, రాయదుర్గం టౌన్ నాయకుడు దామోదర్, శంకరయ్య, సిద్ధప్ప, తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలి

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు అక్కినేని వనజ

**ఆత్రేయపురం/ఆలమూరు మార్చి 08 సూర్య న్యూస్ :** స్త్రీ లేనిదే జీవనం లేదని, సమాజంలో వారి పాత్ర ఎంతో కీలకమని అలాంటి మహిళలను సమాజంలో అందరూ





గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు అక్కినేని వనజ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో సమత మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి భూపతి సుమతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గ్రామమంతటా పర్యటిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ టౌన్ హాల్ నుండి కోర్టు సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు అక్కినేని వనజ, చైర్ పర్సన్ సమత మాక్స్ గండి పద్మ, గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, ఏఐటియుసి నాయకులు కే సత్తిబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు టి మధు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి దేగా ప్రభాకర్ రావు, జ్ఞాన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు చల్లా రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహిళలందరూ సమానత్వం కోసం పోరాడాలని, అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాలని , ప్రతీ మహిళ పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలియజేశారు.దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత బానిసలు కావడంతో అనేక చోట్ల మహిళల పై దాడులు జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ ఒక వ్యసనంగా మారిందని దానిని అవసరానికి మాత్రమే వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ బూసి విద్యా ప్రసన్న, వాసంశెట్టి దుర్గాభవాని, కే రామకృష్ణ,వి శామ్యూల్, ఎంపిటిసి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉషోదయ ,బాలాజీ పాఠశాలలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హిందూపురం మార్చి 08 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఉషోదయ ,బాలాజీ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ



మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి ,ప్రిన్సిపల్ కె.రవీంద్రారెడ్డి, ముఖ్యఅతిథి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్మయిరెడ్డి తదితరులు హాజరై మాట్లాడుతూ మహిళ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు, మహిళలు తమ హక్కుల కోసం అనేక దశాబ్దాల పాటు ఉద్యమాలు నడిపి సాధించుకున్నారని, స్వాతంత్ర పోరాటంలో కూడా పురుషులతోపాటు మహిళలకు కూడా కీలకపాత్ర పోషించారన్నారు, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు ,మన జీవన విధానంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు, మహిళలు లేనిదే సృష్టి లేదని అందువల్ల మహిళలు ఏ రంగాలలో ఉన్న గౌరవించి ప్రోత్సహించాలన్నారు ,మహిళలలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా బాలాజీ, ఉషోదయ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో సమాజం బాగుపడుతుందన్నారు , మహిళలు అన్ని రంగాల రాణిస్తున్నారని ముమ్ముందు అన్ని రంగాల్లో దిగ్విజయంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, ఉషోదయ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు సమగ్రమైన చట్టం తేవాలని మార్చి 17న కలెక్టరేట్ల వద్ద ధర్నా

### ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య

**చింతలపూడి మార్చి 08 సూర్య న్యూస్** కౌలు రైతు చట్టం తేవాలని కోరుతూ మార్చి 17 తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సమ్మటివారిగూడెం గ్రామంలో కౌలు రైతుల సంఘం సమావేశం సంకు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి. జమలయ్య మాట్లాడుతూ ఎన్నికలసందర్భంగా టిడిపి, బిజెపి,జనసేన,కూటమి కౌలు రైతుల రక్షణ కోసం క్షేమం కోసం నూతన కౌలు రైతు చట్టం తెస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికి 9 నెలలు పూర్తయి పదో నెల కావస్తున్న ఇంతవరకు నూతన కౌలు చట్టం తీసుకు రాలేక పోయారని, దీనివలన కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ పథకాలు బ్యాంకు వడ్డీ రాయితీ పొందలేకపోతున్నారని కనీసం రైతు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే పరిస్థితి లేదని,



కాబట్టి కౌలు రైతుల నూతన చట్టం తీసుకురావాల్సిన ప్రాధాన్యత ఉందని, ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కౌలు రైతులకు నూతన చట్టం కౌలు రైతుల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు తేవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచనామా రిపోర్టు ఆధారంగానే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల బాధిత కుటుంబాలకి 10, లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చెరువులలో కాలువలలో ఉన్న గుర్రపు డెక్కన్ తొలగించి సమగ్రమైన పూడిక పనులు చేపట్టి నీటిని నిల్వ చేసి రైతుల వ్యవసాయాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కౌలు రైతులు సంకు వెంకటనారాయణ వినుకొండ శ్రీను, వనమాల శాంతారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, తక్కలపాటి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యల పై జరగబోవు మహా ధర్నా ను

# జయప్రదం చేయండి

### :వ్యవసాయ కార్మిక సంఘం

**గోరంట్ల మార్చి 08 సూర్య న్యూస్** ఉపాధి కూలీల సమస్యల పై ఈనెల మార్చి 12 న విజయవాడలో జరగబోవు మహా ధర్నాకి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని



వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోరంట్ల మండల పరిధిలోని మందల పల్లి , వడిగేపల్లి , పులగూర్ల పల్లి గ్రామాల్లోని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి పని ప్రదేశం లో పర్యటించి కూలీలతో మాట్లాడడం జరిగింది. అలాగే కూలీలతో మాట్లాడుతూ ఉపాధి కూలీలు సమస్యలతో సతమతం అవుతు శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ అనుభవిస్తున్నారు. బౌండరీ ట్రెంచులు , ఫారం ఫండ్లు పనులు పూర్తి చేయడానికి కూలీలు సొంతంగా ఒక్కొక్కరు 50 రూపాయలు నుండి 100 రూపాయలు ఖర్చు పెట్టుకొని ట్రాక్టర్ల ధర నీళ్ల తోలించుకుని పనులు చేస్తున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా చేసిన పనులకు పే స్లిప్పులు గాని బిల్లు గాని ఇవ్వడం లేదు. ఇప్పటికి మల్లాపల్లి , దిగువపల్లి వంటి గ్రామాల్లో కూలీల పనులు పోవడానికి సిద్ధంగా ఉన్న పనులు కల్పించలేదు. దశాబ్ద కాలంగా కూలీలకు పనిముట్లు ఇవ్వకుండా నెలల తరబడి చేసిన పనులకు బిల్లులు బకాయిలు ఉన్నాయి. వీటన్నిటిని పరిష్కారం కోసం ఈ నెల 12 వ తేదీ ఉపాధి కూలీల సమస్యలు మీద విజయవాడ లో పెద్ద ఎత్తున ధర్నా జరుగును. ధర్నా లో కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , వ్యవసాయ మహిళా కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రీ నెరణికి లింగేశ్వర స్వామి పట్టద దేవర కార్యక్రమానికి

# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి 50 వేల విరాళం



**హొళగుంద మార్చి 08 సూర్య న్యూస్:** మండలంలోని నెరణికి గ్రామంలో వెలసిన కురువల ఆరాధ్య దైవమైన నెరణికి లింగేశ్వర స్వామి పట్టద దేవర కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.విరుపాక్షి ధనవంతుగా 50 వేల రూపాయల విరాళాన్ని ఆలయ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ మరియు ఆలయ పెద్దలు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అడిగిన వెంటనే సహకరించిన ఎమ్మెల్యే విరుపాక్షికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెరణికి గ్రామ పెద్దలు సోమప్ప, మఠం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మణులు.. స్ఫూర్తినిచ్చే ఘణులు

### ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించిన నేతాజీ వాకర్స్

**మణుగూరు మార్చి 08 సూర్య న్యూస్ :** మహిళ మణులు స్ఫూర్తినిచ్చే ఘణులని, నేల నుండి నింగికెగిరే వరకు మహిళలు రాణిస్తున్నారని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ అధినేత ఎన్ విజయ





భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ హై స్కూల్లో నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి నాగశ్రీ, రామానుజవరం జెడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యశోద, మిషన్ భగీరథ ఏఈ అరుంధతి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అంజిత, ఏఎస్ఐ శాంతి, సాంబయిగూడెం జెడ్పి హై స్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత, మణుగూరు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, రాధిక కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయురాలు సంధ్యలకు నేతాజీ వాకర్స్ పుష్పగుచ్చాలు అందించి శాలువతో సత్కరించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తున్నారని కొనియాడారు. వివక్షకు గురికాకుండా, ఎటువంటి భయాందోళనలకు తావులేకుండా స్వేచ్ఛగా కలలు సాకారం చేసుకున్నప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభించినట్లునని మహిళ మణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, రామిరెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, కంపాటి రాజేంద్రప్రసాద్, కనుకు రమేష్, మాలోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం లో

# పూజలు 763వ రోజు నిత్య అన్న ప్రసాద వితరణ

**గుంతకల్లు మార్చి 08 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ధర్మకర్త తలారి పరుశు రాముడు శకుంతలమ్మ దంపతులు ఎక్స్ జెడ్పిటిసి రామాంజనేయులు రంగనాయకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ 763వ రోజు జరుగుతుందని తెలపడానికి సంతోషిస్తూ ఆలయ నిర్మాణం నుండి ఈరోజు వరకు ప్రత్యేక రుచికరమైన వంటలతో వందలాది మందికి నిత్య అన్న ప్రసాదము అందించడం జరుగుతుందని అలాగే ప్రతి ఒక్క భక్తున్ని శ్రీ లక్ష్మీ నారాయణ స్వరూపంగానే భావిస్తూ ఈరోజు ఆదినారాయణ వారి కుటుంబ సభ్యులు నిత్య అన్న ప్రసాద వితరణ చేయించడం జరిగినది. వారికి వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఎంతోమంది అన్నదాన వితరణకు వచ్చి వారి పిల్లల పుట్టినరోజులు వారి పెళ్లిరోజు వేడుకలు ఏవైనా పెద్దల వాళ్ళ పేర్ల మీద అన్నదానం చేయించడం జరుగుతూ ఉంది అందరూ పాల్గొని ఈ నిత్యాన్న ప్రసాద వితరణలో భాగస్వాములు కావాలని భక్తులను ప్రజలను కోరుచున్నామనీ అన్నారు.14.3.25 పౌర్ణమి శుక్రవారం శ్రీలక్ష్మి దేవి జయంతి పురస్కరించుకొని దేవస్థానం నందు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడును మహిళలు సౌభాగ్యవతి కుంకుమార్చన సేవలు వసంతోత్సవాలు స్వామివారి పల్లకి సేవ నిర్వహించబడును అందరూ భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ నిత్య అన్న ప్రసాద వితరణ మల్లికార్జున స్వామి, మురళి, శివరత్న, శశికళ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.





## విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విజయవాడ మార్చి 08 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయం నందు వైసిపి విజయవాడ పశ్చిమ మహిళా విభాగం అధ్యక్షులు పేరూరి దుర్గ భవాని ఆధ్వర్యంలో అంతర్జాతియ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు రెహమాతున్నీసా పాల్గొని మహిళా నాయకులందరితో కలిసి కేక్ కట్ చేసారు. వైసిపి మహిళా నాయకులందరు నగర మేయర్ రాయన భాగాయలక్ష్మి ని, కార్పొరేటర్లు రెహమాతున్నీసా, గోదావరి గంగ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని. గతంలో జగన్ మోహన్ రెడ్డి హయాంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పంచాయతీలలో, కార్పొరేషన్లలో, అసెంబ్లీలో, శాసన మండలి లో ప్రతి ఒక్క దానిలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు, సంక్షేమ పథకాల అమలు లో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పించి ప్రతి



మహిళ విజయవంతం అయ్యేందుకు కృషి చేశారన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా బలోపేతం అవ్వాలంటే జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. వైయస్ ఆర్ సిపి మహిళా విభాగ నాయకులందరూ జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉంటూ రాబోయే రోజుల్లో వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శ్రమిస్తామన్నారు. మహిళలందరూ అభివృద్ధి చెందాలని అన్ని రంగాలలో ముందుండాలని కోరుకున్నారు.38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమాతున్నిసా మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలందరూ అన్ని రంగాలలో ముందు ఉండి, ఘన విజయాలు సాధించి ఆదిశక్తిగా ఉండాలన్నారు.పశ్చిమ మహిళా విభాగం అధ్యక్షురాలు



పేరూరి దుర్గాభవాని మాట్లాడుతూ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయం నందు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మహిళా కార్పొరేటర్లతో కలిసి ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జగనన్నకు తోడుగా ఉంటూ జగనన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా నాయకులు అండలూరి లత, ఉప్పాడ రాజ కుమారి రెడ్డి, పేరూరి పద్మ, అన్నపూర్ణ, అరుణ, సంగం సుబ్బులు, కుమారి, మధు, చిన్ని, నిర్మల, మున్నీసా, నీలిమ, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# నెల్లూరు జిల్లాలో కూటమికి ఎదురుదెబ్బ..!

**జనసేన పై తొలి కౌంటర్ ఫిర్యాదు..!**

**మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం పై చర్యలు తీసుకోండి**

**వైసిపి యువ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున**

**నెల్లూరు టౌన్ మార్చి 08 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. జనసేన పై తొలి కౌంటర్ ఫిర్యాదు ఇచ్చారు, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి



యువ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున. మాజీ సి యం వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని టౌన్ సిఐ కు ఫిర్యాదు అందజేశారు. వివరాల్లోకెళ్తే నెల్లూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఈ నెల 5 వ తేదీ జనసేన నేతలు... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మీడియా తో మాట్లాడుతూ మార్చి 5వ తేదీ జనసేన నేతలు నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ లో మాజీ సి యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని .. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసిస్తుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులు పెట్టిన కారణంగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాజీ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ తూతూ మంత్రంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఒక్క చోట కూడా డిపాజిట్ కూడా దక్కించుకోకుండా దారుణంగా ఓడిపోయిన చరిత్ర పవన్ కళ్యాణ్ దని అన్నారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని.. తెలుగుదేశం పార్టీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టి 21 సీట్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 151 యొక్క స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు.. వారి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..కార్యకర్త జగన్మోహన్ రెడ్డి ని గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. కూటమి నేతలు ఇలాంటి చర్యలు కొనసాగిస్తే వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా యువతను అంతా ఏకం చేసి జిల్లాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి , వైసిపి ఆర్యవైశ్య విభాగం నాయకులు చీరల కిషన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం అంటున్న కబ్జాదారులు

**న్యాయం చేయాలంటూ మీడియా ద్వారా కోరిన బాధితుడు**

**రైల్వే కోడూరు మార్చి 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బొమ్మ వరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 937,938,939 లో 10 ఎకరాలు భూమిని రాజంపేట





మండలం మునక్కాయ పల్లి గ్రామం నివాసంలో ఉండే పృథ్వీరాజ్, 2010 సంవత్సరం ఎస్ సుబ్బరాఘవరాజు నుండి కొనుగోలు చేయడం జరిగింది. డాక్యుమెంట్ నెంబర్ 916/2010, చిట్వేల్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది, తర్వాత అమ్మిన వ్యక్తి భార్య, వారి పిల్లలు, మరో వ్యక్తితో చేతులు కలిపి, ఆ భూమిలో మరో భాగం ఉంది అని వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది, నాపై కోడూరు కోర్టులో సివిల్ వాజ్యం వేయడం జరిగింది వారి అధికార పలుకుబడి ఉపయోగించి తహసిల్దార్ కార్యాలయంలో నా పేరుతో ఉన్న ఆన్లైన్ ను తొలగించి ఆ భూమి నాదేనని భూమి దగ్గరికి వస్తే చంపుతామని బెదిరించడం జరిగింది. తర్వాత నేను హైకోర్టును ఆశ్రమించాను కోర్టు నాకు ఆ భూమి నాకే చెందుతుందని కోర్టు తీర్పునిచ్చింది, తర్వాత ఓబులవారి పల్లి తాసిల్దార్ కార్యాలయం వారు నా పేరు పృథ్వీరాజ్ పైన ఆన్లైన్ చేయడం జరిగింది. బుధవారం రోజున నా భూమి లోనికి నా అనుమతి లేకుండానే భూ కబ్జాదారుడు అయినటువంటి దుగ్గిన చంద్రబాబు నాయుడు తండ్రి వెంకటసుబ్బయ్య నాయుడు తన అనుచరుడు గోపాల్ నాయుడు అనే వ్యక్తులు తన అనుచరులను తీసుకొని వచ్చి మా 10 ఎకరాల మామిడి తోటను నరకడం జరిగింది, ఆ మామిడికట్లు అమ్మడం జరిగింది, నేను హైదరాబాదులో ఉన్నాను విషయం తెలుసుకొని విచారిస్తే అంతా మా ఇష్టం అధికారం పార్టీ మాదే మామిడి చెట్లే నరకం భూమి మాది అనే వస్తే భూ యజమానులు కూడా నరికేస్తామని బెదిరించడం జరిగింది, దుగ్గిన చంద్రబాబు నాయుడు కన్ను పడితే ఎంత భూమి అయినా తన సొంతం కావాల్సిందే లేదంటే కబ్జా కబ్జా జరుగుతుందని, భూ కబ్జాదారున్ని మీద బాధ్యత భూ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు, కోర్టును ధిక్కరించడం, మండల తహశీల్దారుని లెక్కచేసుకోకుండా, మండల పోలీసు వారిని పట్టించుకోకుండా, అంతా నా ఇష్టం అధికార పార్టీ నాదే ఎవరొస్తారో చూస్తా వారి అంతు చూస్తా అంటూ దుగ్గిన చంద్రబాబు నాయుడు వ్యవహరించడం చూస్తుంటే మనం ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా లేదా రాజరికంలో ఉన్నామా అన్న విధంగా ఉంది. ఇలాంటి కబ్జాదారున్ని కోర్టును దిక్కరించిన వ్యక్తిని,ప్రజాస్వామ్యంలో అధికారులను పట్టించుకోని కబ్జాదారున్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధ్యత భూ యజమాని కోరుతున్నారు

### ఘనంగా శ్రీచైతన్య పాఠశాల లో

# మహిళ దినోత్సవం

**హిందూపురం మార్చి 08సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజీఎం సుబ్బారెడ్డి ఆదేశాలు మెరుకు స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లో



మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యారాలు కు డ్రాఫ్ ఔట్ అయినా ప్రతి అమ్మాయి తల్లి తండ్రులు తో మాట్లాడి ఆ అమ్మాయి ని పాఠశాల లో చేర్చి ఆ అమ్మాయి పురోగతి ని తమ భాద్యత గా భావించాలని తెలిపారు, ఈ సందర్బంగా పాఠశాల ఆయా అయినా చిట్టమ్మ ను సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, ప్రైమరీ ఇంచార్జి నవతా, వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో మహిళలకు ప్రాధాన్యత

**ప్రతి రంగంలో మహిళలు ప్రగతిని సాధిస్తున్నారు...అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చ్ 08 సూర్య న్యూస్** విజయవాడ తూర్పు నియోజకవర్గం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల్లో మహిళా కార్యకర్తలు మాత్రమే ఉంటారని జనసేన పార్టీలో మాత్రం వీర మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. జనసేన పార్టీలో వీర మహిళ విభాగం తీర్చిదిద్దిన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మహిళా లోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో కూడా 33% మహిళలకి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా నేడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ప్రతి




నియోజకవర్గంలో కూడా ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని తెలిపారు. మహిళా దినోత్సవం వేడుకలు ఏర్పాటుచేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ని ప్రత్యేకంగా అభినందించారు. జనసేన పార్టీలో ఉన్న వీర మహిళలకి అన్నీ విధాలుగా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖ మహిళలకి మరియు జనసేన పార్టీ వీర మహిళలకి ప్రత్యేక సత్కార సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు, కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఏపీఐఐసీ డైరక్టర్ మండలి రాజేష్ , విజయవాడ జనసేన పార్టీ మహిళా కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక , పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివపార్వతి , ఆత్తులూరి రాజ్యలక్ష్మి , పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డీ అనిత , కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి , తో పాటు వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఎదుగుదలను ఓర్చుకోలేని

# వైసిపి నాయకులకి ఖబర్దార్...!

**గుంతకల్లు మార్చి 08 సూర్య న్యూస్ :** పట్టణంలోని కసాపురం రోడ్డు స్థానిక వాసగిరి మణికంఠ క్యాంప్ కార్యాలయం నందు జనసేన నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణ, మండల జనసేన శ్రేణులు



మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, వ్యాపారవేత్త, సేవాతత్పరుడు అన్నింటికీ మించి మెగా కుటుంబానికి వీర విధేయుడైన వాసగిరి మణికంఠ మంచితనం గురించి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అధ్యక్షులు వారు ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ ఆయా కార్యక్రమాలు జయప్రదం చేయడానికి విశేష కృషి చేసిన ఆయనకు పవన్ కళ్యాణ్ ఆమోదంతో గుంతకల్లు నుండి వాసగిరి మణికంఠ కు జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించారు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాలు పార్టీ కష్ట కాలంలో గుంతకల్లు నియోజకవర్గంలో పార్టీ ని చురుగ్గా ముందుకు తీసుకుని వెళ్ళినందుకు గాను 2024 నవంబర్ నెలలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యుడిగా నియమించారు. అనంతరం ఆయన గుంతకల్లు నియోజకవర్గంలోని కూటమి ఎమ్మెల్యే గెలుపునకు తన ఆరోగ్యం బాగా లేకపోయినా నిస్వార్ధంగా కృషి చేసిన విధానాన్ని కూటమి నాయకులందరూ మెచ్చుకున్నారు. ఇలాంటి నిజాయితీ గల నాయకుడిని వైసిపి నాయకులు అహంకారి అని విమర్శించడన్ని హాస్యాస్పదంగా భావిస్తూ వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. కరోనా విపత్కర పరిస్థితుల్లో వాసగిరి మణికంఠ గుంతకల్లు నియోజకవర్గం చిరంజీవి ఉచిత ఆక్సిజన్ బ్యాంకు ఇన్చార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ప్రాణవాయువు అందక ఇబ్బంది పడుతున్న కరోనా ఆపన్నులకు అండగా నిలిచాడు. స్వతహాగా కూడా సేవా తత్పరుడైన వాసగిరి మణికంఠ పలు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఎంతోమంది కార్యకర్తలకు, ఇబ్బందులలో ఉన్న వ్యక్తులకు తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయాలు చేస్తూ కోవిడ్ సమయంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమలు మరియు నిత్యావసర సరుకులు ఇప్పించడం మరీ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ వెంటిలేటర్ వితరణ గావించారు. కరోనా మొదటి వేవ్ లో తన మిత్రబృందంతో కలిసి ఎన్హెచ్ 44 బైపాస్ పైన అన్నదాన శిబిరాలు నిర్వహించారు. మెగా హీరోల జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు నిర్వహించు అనేక రక్తదాన శిబిరంలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ ఎన్నో సార్లు రక్తదానం చేశారు. ఇలా అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైనా వాసగిరి మణికంఠ ని పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంకు పిలిపించి మరీ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందించారు. ఇంతటి నిజాయితీ గల వ్యక్తి ఎదుగుదలను చూసి ఓర్చుకోలేని, పార్టీలు మారిన వారు మరియు వైసీపీ లోని కొందరు నాయకులు భవిష్యత్తులో వారి అవినీతి (భూకబ్జాలు, మట్టి మరియు ఇసుక దోపిడీలను) బాగోతాలు ఎక్కడ బయటకు తీస్తారు అన్న భయంతో విమర్శిస్తున్నారనేది మాకు అర్థం అయింది రాబోయే రోజుల్లో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, మీ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడరని జనసేన శ్రేణులు వైసీపీ నాయకులను గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, మండల అధ్యక్షుడు పురుషోత్తం, జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన వీర మహిళ బండి చంద్రకళ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కసాపురం నందా, కథల వీధి అంజి, గాజుల రాఘవేంద్ర, ధోనిముక్కల విజయ్, సుబ్బయ్య, సుంకర నాగరాజు, ముద్దులపురం ప్రసాద్, అమర్, అఖిల్, పామయ్య, ధనుంజయ, కసాపురం రామాంజనేయులు, మురళి, మల్లీ, బ్రహ్మయ్య, హేమంత్, ఆటో రామకృష్ణ, అనిల్ కుమార్, బి. వంశీ, నెలగొండ పవన్, మధు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా హయాంలోనే మహిళలకు మంచి గుర్తింపు

**- ఆలూరు తెదెపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) మార్చి 08 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తూ మంచి గుర్తింపును అందిస్తారని ఆలూరు తెదేపా





ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా 710 స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ ద్వారా సుమారు 4 కోట్ల 35 లక్షల 91 వేల రూపాయలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దన్నారు. అలాగే ఆలూరు మండలంలోని పొదుపు సంఘ మహిళలకు మరియు ఆలూరు పట్టణ మహిళలకు మరియు కస్తూరిబాయ్ మహిళా నాయకురాలు అందరికీ శాలువా కప్పి పూలదండలతో సన్మానం చేసి మిఠాయిలను తినిపించారు. అలాగేమహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు గౌరవ,మర్యాదలతో పాటుగా వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరికీ తెలుసని అలాంటి దౌర్జన్య పాలనకు స్వస్తి పలికి నవసమాజ నిర్మాణంలో మహిళా సాధికారతకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం పొదుపు సంఘాల మహిళా నాయకులు,ఆలూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు,బివీజి టీం అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

### జూటూరు సత్యనారాయణ వర్థంతి సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 08 సూర్య న్యూస్** పట్టణం లోని రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం చెందిన కీర్తిశేషులు జూటూరు సత్యనారాయణ రిటైర్మెంట్ రిజిస్టర్





జేఎన్టీయూ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు జూటూరు మహేష్ బాబు సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్ మాట్లాడుతూ జూటూరు మహేష్ బాబు సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు సురేష్ మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళు 9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, కన్నా వెంకటేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి సర్వం మహిళా మూర్తులే

**మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**సేవలు అందిస్తున్న పలువురు మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట మార్చి 08 సూర్య న్యూస్ :** సృష్టిలో సర్వం మహిళా మూర్తులేనని వారులేనిదే సృష్టి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారుసత్యానందరావుఅన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట పంచాయితీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యానందరావు మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్ర దేవతా అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారు అని తెలిపారు. అలాంటి స్త్రీలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అమ్మగా సోదరిగా భార్యగా మగవారి జీవితానికి తోడుగా ఉండే స్త్రీ కి ఈ రోజు ఒక్కరోజే కాదు ప్రతి రోజూ మహిళా దినోత్సవమే అని తెలియజేస్తున్నానని తెలిపారు. మహిళలకు తగిన గౌరవం, మర్యాద, గుర్తింపు ఇవ్వమడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం,విద్యకు మూలమైన సరస్వతీ అమ్మవారు కూడా మహిళే అని వివరించారు. మహిళల అభివృద్ధి కోసం ఎన్నికలకు ముందు మహాశక్తి



పథకాలు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలు ఉద్యోగం చేస్తారని,కుటుంబాన్ని చూసుకుంటారని చెప్పారు. మన దేశానికి మూలమైన రాష్ట్రపతి కూడా మహిళే అని,మన రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడే బాధ్యత కూడా ఒక మహిళా మంత్రి హోమ్ మంత్రి వంగలపూడి అనిత,దేశ ఆర్థిక వ్యవస్థను నడిపే నిర్మలా సీతారామన్ మహిళ అని గుర్తు చేశారు. మహత్తరమైన శక్తి ఉన్న మహిళా లోకానికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ ఇతర కార్యాలయాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ లు కలసి దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే మేమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 09 మార్చి, 2025

## అలరించిన కాముని వేషధారణాలు




**హొళగుంద మార్చి 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో విరక్త మఠం పరిసర ప్రాంతాలకు చెందిన పెద్దలు,యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్న వేడుకల్లో భాగంగా రెండవ రోజు అయిన శనివారం మగవాళ్ళు వేసిన మహిళల వేషాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనేక రకాల హాస్య సన్నివేశాలను ప్రదర్శిస్తూ కుట్టిదరే కుట్టమ్మా..కన్నడ భాషల్లో పాటు పాడుతూ నృత్యాలు చేశారు.వీటిని చూడడానికి ప్రజలు తరలివచ్చారు.అలాగే నేడు తండా వారి వేషధారణ వేయనున్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## తెలియజేసిన ఎమ్మెల్యే బత్తుల

**స్వయం ఉపాధితో మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించి సగర్వంగా జీవించాలి**

**తూర్పుగోదావరి/రాజానగరం మార్చి 08 సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాజానగరం రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ





మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ,వారి సతీమణి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ మహిళల సాధికారిక దిశగా మన అందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఈరోజు కావడం విశేషమన్నారు. మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి ఆయన పేర్కొన్నారు.మహిళా హక్కులతో పాటు, సమానత్వం, సాధికారత సాధించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ముఖ్య ఉద్దేశమని.. సమాజంలో మనం ఒక మహిళను బలపరిస్తే, ఆమె కుటుంబాన్ని బలపరుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో మనమందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంలో ఆనందం ముందుకు వెళ్తుందని అన్నారు..76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో మనువాద అకృత్యాలైన, సతీసహగమనం, బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారాల నుండి బయటపడి, నేడు సమాజంలో స్త్రీ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుటకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.నా సహచర తోబుట్టువులు, జనసేన వీరనారీ మణులు, నియోజకవర్గ మహిళా సహెూదరులందరికి పేరుపేరునా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మహిళల అభ్యున్నతికై పాటుపడుతూ ప్రతీ మహిళకు ఆదర్శంగా నిలుస్తున్న పలువురుని దుశ్శాలువాలతో సత్కరించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు సమపాళ్లలో ప్రాధాన్యత లభిస్తుంది అని, దేశ స్థితి గతులు మార్చడం లో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు. మహిళలు అన్నీ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.. అనంతరం ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలందరూ కలిసి బత్తుల వెంకటలక్ష్మి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్ట్ శివ ప్రసాద్ మృతిపై

## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి

**శివ ప్రసాద్ మృతి అత్యంత బాధాకరం**

**తూర్పుగోదావరి/సీతానగరం మార్చి 08 సూర్య న్యూస్:**సీనియర్ పాత్రికేయుడు శివ ప్రసాద్ మృతిపై శాసనసభ్యులు ఒత్తులు బలరామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివప్రసాద్ గత



కొంతకాలంగా రాజమహేంద్రవరం బొల్లినేని హాస్పటల్లో 18 రోజులుగా చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో శనివారం మధ్యాహ్నం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 12 సంవత్సరాలుగా ప్రతీకా రంగాలలో ప్రతినిధిగా ఉంటూ అనేక సేవలు అందించిన శివప్రసాద్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ,వార్తా సంస్థలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలం పాటు అదే పత్రిక రంగంలో ఆయన అందించిన సేవలు వెలకట్టలేనవన్నారు. వార్త పేపర్ రిపోర్టర్ శివప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**విద్య వల్ల విచక్షణ జ్ఞానం ఆలోచన ధోరణి కూడా పెరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 08సూర్య న్యూస్:** ఆడపిల్లలకు తప్పనిసరిగా చదువును చెప్పించాలని, విద్య వల్ల విచక్షణ జ్ఞానం , ఆలోచన ధోరణి కూడా పెరుగుతుందని జిల్లా ప్రధాన




న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మితో కలిసి మహిళలకు ఒక సందేశంలో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల తన మొదటి గురువుగా తల్లిని భావించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు స్పర్శ మంచి స్పర్శ పట్ల చిన్నతనం నుండే ఆడపిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆడపిల్ల ఆత్మవిశ్వాసంతో ఉండాలని ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే పరిస్థితి ఉండాలన్నారు. ఆడపిల్లలకు తప్పనిసరిగా చదువును చెప్పించాలని విద్య ద్వారా విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. విద్య వల్ల విచక్షణ జ్ఞానం , ఆలోచన ధోరణి కూడా పెరుగుతుందని తెలిపారు. రాజ్యాంగం విద్యను ప్రాథమిక హక్కుల పరిధిలోకి తీసుకురావడం జరిగిందని మగ పిల్లవాడితో పాటు ఆడపిల్ల కూడా చదువులు చెప్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి కనపర్చాలన్నారు.అవిద్య వల్ల డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయన్నారు.ప్రభుత్వాలు ఉచితంగా విద్యను అందించడంతోపాటు వసతి సౌకర్యం కూడా కలుగజేస్తుందని ఈ అవకాశాలను సద్విని చేసుకొని పిల్లలను బడులకు పంపించాలనీ కోరారు.మనం ఉండే పరిస్థితుల కంటే మెరుగైన,ఉన్నతమైన స్థానానికి మన పిల్లలు చేరడం విద్యా ద్వారా సాధ్యం అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు వల్ల చిన్నతనంలోనే గర్భం ధరించడం వల్ల అనేక అనారోగ్యాల బారిన పడడం జరుగుతుందన్నారు.బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి మార్చి 08 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డులో ఉన్న రాఘవేంద్ర కాలనీ లో గల అగాపే ఆశ్రమంలో మంజుల రాముడు భార్య వెంకట లక్ష్మమ్మ వారి కుమారుడు మంజుల హరిప్రసాద్ 9వ వర్ధంతి ని జ్ఞాపకం చేసుకొని ఆశ్రమంలో అన్నదానం చేయాలని ఆశతో కుటుంబమంతా కలిసి అగాపే ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు సిద్ధపరచుకొని అన్నదానం చేశారు. పెద్ద కుమార్తె మల్లేశ్వరి, చిన్న కుమార్తె మణికుమారి, అల్లుడు దుర్గాప్రసాద్, తమ్ముడు మంజుల మహేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

### గోదావరి మునికి మృతి చెందిన...

## యువకులకు 5 లక్ష చెక్కు పంపిణీ

**తాళ్ళపూడి మార్చి 08 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న తాడిపూడి గ్రామం లో మహాశివరాత్రి రోజున గోదావరి







నదిలో స్నానాలు చెయ్యటానికి వెళ్లిన యువకులు ప్రమాదశాత్తు గోదావరిలో మునిగి చనిపోవటం వల్లన నియోజకవర్గ ప్రజలని తీవ్రమైన దిగ్భ్రందికి గురి చెయ్యటం అందరికి తెలిసిన విషయమే వల్లన ఈ సందర్భంగా కొవ్వూరు టిడిపి సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చి బాబు ,స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు , కొవ్వూరు ఆర్డిఓ , తాళ్లపూడి ఎమ్మార్వో మరియు పలువురు అధికారుల కూటమి నాయకుల చొరవతో బాధిత కుటంబాలకు 5 లక్షల రూపాయిల చెక్ ను కూటమి ప్రభుత్వం ద్వారా మంజూరు చెయ్యటం జరిగింది ఈ సందర్భంగా టీడీపీ యువ గళం సభ్యులు కూడా బాధిత కుటంబాలకు అనగా ఒక్కొక్కకుటంబానికి 25000 రూపాయిల చొప్పన బాధిత కుటంబాలకు అందజేయటం జరిగింది. వీరితో ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణీ రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మునిసిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని ఉన్నారు ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి 25,000 చొప్పున అనగా మొత్తం 5 కుటుంబాలకు 25,000 చొప్పున 1,25,000 రూపాయిలు బాధిత కుటంబాలకు తమ వంతు ఆర్థిక సాయం అందించిన వారు 1) జీవి ప్రసాద్ :50,000 ( అన్నదేవరపేట) 2) కాకర్ల సత్యేంద్ర అండ్ కూచిపూడి గణేష్ 45,000 (అన్నదేవరపేట) 3) కోర్లపాటి లక్ష్మణ్ రావు రు ( దత్తుడు ) (గజ్జరం) 10,000 4) అనపర్తి ప్రసాద్ 5,000 ( పోచవరం) 5) వల్లేపల్లి సతీష్ 5000( బల్లిపాడు) 6) మద్దూకూరి శంకరం, ఉప్పులూరి రమేష్, దుగ్గిరాల జగదీష్ 5000 ( బల్లిపాడు) 7) అన్నమారెడ్డి రమణ 5,000 ( తిరుగుడుమెట్ట) మరియు టిడిపి యువగళం నాయకులందరు మృతి చెందిన యువగులకు ఆర్థిక సహాయం అందించారు.

### ఘనంగా శ్రీచైతన్య పాఠశాల లో

## మహిళ దినోత్సవం

**హిందూపురం మార్చి 08సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజీఎం సుబ్బారెడ్డి ఆదేశాలు మెరుకు స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లో



మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యారాలు కు డ్రాఫ్ ఔట్ అయినా ప్రతి అమ్మాయి తల్లి తండ్రులు తో మాట్లాడి ఆ అమ్మాయి ని పాఠశాల లో చేర్చి ఆ అమ్మాయి పురోగతి ని తమ భాద్యత గా భావించాలని తెలిపారు, ఈ సందర్భంగా పాఠశాల ఆయా అయినా చిట్టమ్మ ను సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, ప్రైమరీ ఇంచార్జి నవతా, వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

### లోక్ అదాలత్ సేవలను వినియోగించుకున్నారు

## జిల్లా వాసులు

**నెల్లూరు మార్చి08 సూర్య న్యూస్** మార్చి 8న జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రధాన న్యాయమూర్తి సి



యామిని పిలుపు మేరకు శనివారం నెల్లూరు జిల్లాలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు... లోక్ అదాలత్ కార్యక్రమంలో వెంకట నాగ పవన్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సీనియర్ సివిల్ జడ్జ్ జి స్వాతి జూనియర్ సివిల్ జడ్జ్ నెల్లూరు ఎల్ శారద రెడ్డి అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ ఎన్ లావణ్య స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోకదాలత్ కార్యక్రమంలో పలువురు తమ కేసులను పరిష్కరించేందుకు మక్కువ చూపారు.. ఈ లోక్ అదాలత్ లో సివిల్ క్రిమినల్ కేసులు ప్రీలికేషన్ కేసులు బ్యాంకు బిఎస్ఎన్ఎల్ కేసులు అలాగే రైల్వే సమస్యలు కరెంట్ బిల్లులు మంచినీటి సమస్యలు పార్టీషన్ షూట్ లు లేబర్ సమస్యలు క్రిమినల్ కేసులు పలు కేసులకు సంబంధించి పరిష్కారము చూపబడ్డారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాఫ్ ఎం శ్రీ వేణి ఎస్.కె మొహమ్మద్, కరుణాకర్ రావు వెంకటాచలం ఎస్ ప్రకాశం, కిరణ్ కుమార్ ఏ సంధ్యారాణి పి మోహన్ సాయి టైపిస్టులు ఎస్ ప్రకాశం ఎండి ముజీబ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మన రక్తదానం మరొకరి ప్రాణదానం : సాకే వెంకటేష్

**ధర్మవరం మార్చి 08 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన రజనీ ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ సభ్యులు అనంతపూర్ జిల్లా గార్లదిన్నె కు చెందిన జన్నే ఎర్రి స్వామి కి సోషల్ మీడియాలో




బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ లో కదిరికి చెందిన నాగలక్ష్మి అనే చిన్నారి కి తలసేమియా తో బాధపడుతూ పాప అత్యవసరంగా రక్తం కావాలని సోషల్ మీడియా ద్వారా జన్నే ఎర్రి స్వామి కి తెలిసిన వెంటనే స్పందించి బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రికి వెళ్లి తన ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన్నే ఎర్రి స్వామి మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉంది ప్రస్తుతం వేసవికాలం దగ్గరలో ఉండడం వలన బ్లడ్ బ్యాంకులో రక్తనీలు చాలా తక్కువ ఉండడం జరిగింది. ముఖ్యంగా యువత అందరూ స్వచ్ఛందంగా వెళ్లి బ్లడ్ బ్యాంకు చేయాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే నేను కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి తలసేమియా చిన్నారి లు మరియు డయాలసిస్ బాధ్యతలు సోషల్ మీడియా ద్వారా రక్తమవసరం ఉందని తెలిసిన వెంటనే వెళ్లి రక్తదానం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

### మునగచర్ల గ్రామంలో అంతర్జాతీయ

## మహిళా దినోత్సవం

**నందిగామ మార్చి 08 సూర్య న్యూస్ :** మండలం లో మునగచర్ల గ్రామ పంచాయితీ పరిధిలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికి గ్రామ




నాయకులు. అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ.. దైవం ప్రతిచోట ఉండలేక ప్రతి ఇంట్లోనూ స్త్రీని సృష్టించాడని అన్నారు.ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం స్త్రీలపై ఎక్కువగా ఉందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆడపిల్లల పట్ల తల్లిదండ్రులు తగుశ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జీ.వి లక్ష్మణ్ నాయుడు.ఎంపీడీవో పంగులూరి శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామి గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య,ఎంపీటీసీ రంగా, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెమసాని అశోక్ సీనియర్ నాయకులు కొల్లూరు నాగేశ్వరరావు,సురేష్, పంగులూరి, వెంకట్రావు, చిట్టమ్మా, సుజాత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న అంటే ఎంత నమ్మకం

**శనివారం భారీ సంఖ్యలో భక్తులు...స్వామి దర్శనం మరింత సౌకర్యంగా దర్శనం కల్పించాలి భక్తులు**

**భక్తులకు మరింత దర్శనం కల్పించేందుకు ఆలోచన చేస్తున్నాం ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్**

**స్వామి ఆదాయం 52 లక్షల 64 వేల 475 రూపాయలు**







**ఆత్రేయపురం మార్చి 08 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయం శనివారం ఊహలకు అందని సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండే భారీగా తరలివచ్చారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడు శనివారాలు కోరిన కోర్కెలు తీరుతాయి అనడంలో భక్తులకు ఎంత నమ్మకమో శనివారం తరలివస్తున్న భక్తులను చూస్తే ఆశ్చర్యాన్ని కలిగించక పోదు, వారం వారం భక్తులు పెరుగుతూ అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అధికారులు సైతం ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్న స్వామి దర్శనం విషయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతూనే ఉన్నాయి. అంటే ఎంతో నమ్మకంతో దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. అంటే వెంకటేశ్వర స్వామిని ఎంత నమ్ముతున్నారు. అర్థం చేసుకోవచ్చు. కొంతమంది భక్తులు అయితే వారి మొక్కులను చెల్లించుకోవడానికి రాత్రి వేళలో సుధీర ప్రాంతాల నుండి కాలనడకన నడిచి వచ్చి మరి విశేష్ణ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి వెంకటేశ్వర స్వామి దర్శించుకుంటున్నారు. 8 తారీకు శనివారం మాత్రం ఊహించని సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం మరింత సులభంగా అయ్యేటట్టు చూడాలని భక్తులు వేడుకుంటున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు భక్తులకు మరింత దర్శనం కల్పించేందుకు చర్యలు చేపట్టే విధంగా ఆలోచన చేస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు.అలాగే శనివారం ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న పరిస్థితులు ఉన్నత అధికారులకుతెలియజేస్తున్నామన్నారు. అలాగే శనివారం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలలో పర్యవేక్షిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు . ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము వారి సిబ్బందితో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ప్రత్యేక భద్రత కల్పించారు. అలాగే వివిధ దర్శనాల ద్వారా వెంకటేశ్వర స్వామి ఆదాయం 52 లక్షల 64 వేల 475 రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.